




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం 28 సెప్టెంబరు 2025 పేజీలు 8






**శ్రీ లలితా దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు**

వివరాలు 8 లో

## ఒంగోలు కార్పొరేషన్‌కు
# నిధుల వరద



**మళ్లీ తెరమీదకు ఐడిఎస్ఎంటి ప్లాట్ల వ్యవహారం**

**74 ప్లాట్ల వేలం కోసం ప్రభుత్వానికి లేఖ రాసిన ఒఎంసి అధికారులు**

**ప్రభుత్వ అనుమతితో త్వరలో వేలం వేసేందుకు సిద్ధమవుతున్న యంత్రాంగం**

**ఒంగోలు, కార్పొరేషన్‌న్యూస్:** అభివృద్ధి పనులకు నిధులు లేక ఇబ్బందిపడుతున్న ఒంగోలు కార్పొరేషన్‌కు మంచి రోజులు రానున్నాయి. కార్పొరేషన్‌కు నిధుల వరద సాగే రోజులు దగ్గరలో ఉన్నాయి. ప్రజలమీద పైసా భారం లేకుండా కార్పొరేషన్‌కు నిధులు సమకూర్చే మార్గాన్ని కూటమి ప్రభుత్వం ముందుకు తెచ్చింది. ప్రభుత్వం చెప్పిన ఆమార్గంలో ముందుకు వెలితే ఒంగోలు కార్పొరేషన్ ఖజానా కళకళలాడే అవకాశం ఉంది. ఇంతకీ ఏమిటి ఆ మార్గం...?

**మళ్లీ తెరమీదకు ఐడిఎస్ఎంటి స్కీం...!**

ఇంటిగ్రేటెడ్ డవలప్‌మెంట్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం టౌన్స్ (ఐడిఎస్ఎంటి) స్కీం కింద చిన్న, పెద్ద పట్టణాలలో ప్రభుత్వ స్ధలాలను మున్సిపాలిటీలు అభివృద్ధి చేస్తాయి. కొంత కాలం తరువాత ఆస్ధలాలను వేలం వేస్తాయి. అలా వచ్చిన డబ్బులను స్ధానిక సంస్ధలు అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించు కుంటాయి. ఈ స్కీం కింద గతంలో ఒంగోలు కార్పొరేషన్ ఎంపికైంది. సుమారు 2006-07 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వాలు ఈ స్కీంను తీసుకు వచ్చాయి. ఒంగోలు మున్సిపాలిటీగా ఉన్నప్పుడు హౌసింగ్‌బోర్డు కాలనీ సమీపంలో భాగ్యనగర్‌ను ఆనుకొని అప్పటి మున్సిపల్ అధికారులు ఒక స్ధలాన్ని అభివృద్ధి చేశారు. అందులో లే అవుట్ వేశారు. ఆ స్ధలాన్ని ప్లాట్లు , ప్లాట్లుగా విభజించి వేలం వేశారు. అప్పట్లో ఈ స్ధలాలు వేలంలో హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. మున్సిపల్ ఖజానుకు కూడా మంచి రాబడే వచ్చింది. తరువాత కాలంలో ఆ స్కీం నుంచి వచ్చిన డబ్బులతో ఒంగోలు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తరువాత కాలంలో ఆ స్కీం నిలిచిపోయింది. అయితే అప్పట్లో అభివృద్ధి చేసిన మిగతా 6లో...

## జగనన్న కాలనీలలో జరిగిన
# అవినీతిపై చర్యలు తీసుకోవాలి

**టిడ్కో గృహాలు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలి**

**పేదలకు 3 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి**

**అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**



కనిగిరి, మేజర్‌న్యూస్: గత వైకాపా ప్రభుత్వంలో గూడు లేని పేదలకు ఇల్లు ఇస్తారని చెప్పి ఒక్క సెంటుకే పరిమితం చేశారు. మాట తప్పని మడమ తిప్పని జగన్మోహన్ రెడ్డి మాటలు తప్ప చేసిందేమీ లేదు. కనీసం 3 సెంట్లు ఇచ్చేలా చూస్తే పేదలకు అనుకూలంగా ఉంటుంది. అదేవిధంగా గతంలో టీడీపీ అధికారంలో ఉండంగా టిడ్కో గృహాలు ఇవ్వడం జరిగింది. వాటిని కూడా లబ్ధిదారులకు అందజేయలేదు. వాటిని ఇవ్వకపోగా బ్యాంకులో తాకట్టు పెట్టడం జరిగింది. పైగా ఇల్లు ఇవ్వకపోగా నెలవారీ కంతు కట్టాలని వారికి నోటీసులు కూడా వెళ్లడం జరిగింది. జగనన్న కాలనీలు ఊరికి దూరంగా ఉన్నాయి. కనిగిరిలో జగనన్న కాలనీ అయితే వర్షం వస్తే చెరువులను తలపించేలా ఉన్నాయి. అంతే కాకుండా పిల్లలు ఈత కొట్టే పరిస్థితి ఉంది. దూరంగా ఇచ్చిన కాలనీ లను రద్దు పరచి వారికి 3 సెంట్లు స్థలం ఇవ్వాలని కోరారు. రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అదే భూములను ఒకటికి మూడు రెట్లు పెంచేసి ప్రభుత్వానికి అధిక మొత్తానికి విక్రయించి మిగతా 6లో...





**బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

8 లో

# రైల్వే స్టేషన్లో 16 కేజీల గంజాయి పట్టివేత

**పూరీ, తిరుపతి ఎక్సప్రెస్‌లో 16కేజీల గంజాయి గుర్తించిన పోలీసులు**

**గంజాయి ప్యాకెట్లు సీజ్ చేసిన పోలీసులు - పోలీసులు అదుపులో ఇద్దరు అనుమానితులు**

చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణాపై ప్రతిష్టాత్మక చర్యలు చేపడుతున్న గంజాయి అక్రమ రవాణాను మాఫియా దళారులు రెచ్చిపోతు అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. అక్రమ రవాణాదారులపై ఉక్కు పాదం మోపేందుకు ఈగల్ టీం, రైల్వే పోలీసులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణం, ప్లాట్‌ఫారమ్‌లు, ప్రయాణికుల లగేజీ కవర్‌చేస్తూ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.





ఈ క్రమంలో పూరీ, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు జరిపిన పోలీసులు ప్రయాణికుల సామాన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. బ్యాగులను చెక్ చేస్తూన్న సమయంలో 16 కేజీల గంజాయి ప్యాకెట్లు వారి బ్యాగ్‌లలో బయట పడటంతో ఇద్దరు అనుమానితులను మిగతా 6లో...

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అమెరికా మార్కెట్‌లో భారత ఔషధాలే కీలకం



మార్కాపురం, మేజర్‌న్యూస్: అమెరికా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దిగుమతులపై టారిఫ్ పెంపు నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న ఈ చర్యపై పలు దేశాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, భారతదేశం మీద దాని ప్రభావం గురించి ఆందోళనలు వ్యక్తమవుతు న్నాయి. అయితే ఈ నిర్ణయం వల్ల భారతదేశానికి పెద్దగా నష్టం కలగదని ప్రముఖ రసాయన శాస్త్రవేత్త, ఎస్‌ఆర్సి లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడు తూ, భారతదేశం నుంచి అమెరికాకు ప్రధానంగా జనరిక్ ఔషధాలే ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ఆరోగ్య వ్యవస్థలో ఈ ఔషధాల ప్రాధాన్యత ఎంతో ఎక్కువ. అమెరికా మార్కెట్‌లో ప్రస్తుతం వినియోగంలో ఉన్న జనరిక్ మందులలో సుమారు 90 శాతం మందులు భారతీయ కంపెనీలే తయారుచేస్తున్నాయి. కాబట్టి ఈ ఉత్పత్తులపై టారిఫ్ పెంపు చేసినా, వాటి ధరలు పెరగడం వల్ల చివరికి అమెరికా ప్రజల మీదే భారం పడుతుంది. అందువల్ల అమెరికా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాన్ని అమలు చేయడంలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. భారతదేశం ప్రపంచానికి 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా పేరుగాంచింది. తక్కువ ధరలో, అధిక నాణ్యతతో ఔషధాలను సరఫరా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో భారత ఔషధాలకు విస్తృత స్థాయి డిమాండ్ ఉంది. అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషకులు కూడా ఈ విషయంలో సమాన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అమెరికా జనాభా ఆరోగ్య అవసరాలు ప్రధానంగా భారత ఔషధాలపైనే ఆధారపడుతున్నందున, భారత్‌పై తీవ్రంగా టారిఫ్ పెంపు విధించే అవకాశం తక్కువగా ఉందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.



## ఉచిత వైద్య శిబిరంలో బిజెపి నాయకులు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మహిళలకు, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించటమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యం అని జిల్లా బిజెపి సీనియర్ నాయకులు రాంపల్లి జగన్నాథ శాస్త్రి అన్నారు. మండలంలోని ఆరేపల్లి గ్రామం వాకావారి పాలెంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన సేవా పక్షోత్సవాలు లో భాగంగా శనివారం కనగాల ప్రభుత్వ వైద్యశాల వారి ఆధ్వర్యంలో ససక్త్,నారి అభియాన్,ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య,పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా బలంగా ఉన్నప్పుడే కుటుంబాలు వృద్ది చెందుతాయని పోషకాహారం అందినప్పుడే వారు ఆరోగ్యంగా ఉంటారు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పొన్నపల్లి సత్యన్నారాయణ, దామర్ల చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు


భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు సంకటి వారి వీధిలో కాపు సంఘం మహిళా సభ్యులచే ప్రత్యేక పందిరి ఏర్పాటు చేసి కనకదుర్గమ్మ అమ్మవారి ప్రతిమను ప్రతిష్ఠించారు. నవరాత్రుల 6వ రోజు శనివారం అమ్మవారి పూజలను యర్రంశెట్టి సాంబశివరావు..పూజ్యశ్రీ దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రులు సందర్భంగా ప్రతినిత్యం అమ్మవారికి పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులచే భట్టిప్రోలు కార్తికేయ శర్మ పూజలు నిర్వహింప చేశారు.ఈ కార్యక్రమాలను కమిటీ సభ్యులు యర్రంశెట్టి పద్మ,కూరేటి ధనలక్ష్మి, కూరేటి కోటేశ్వరమ్మ,జొన్నకూటి లక్ష్మి,యర్రంశెట్టి వెంకాయమ్మ యర్రంశెట్టి వనజాక్షి,యర్రంశెట్టి శివ,య ర్రంశెట్టి శ్యామసుందరి,పావనిలు పరిరక్షించగా జొన్నకూటి వెంకటేశ్వర్లు,యర్రంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి ఇప్పుడు మొదలైంది: ఎం ఆర్ కె మూర్తి

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: గత ప్రభుత్వంలో ఆగిన అభివృద్ధి కూటమి ప్రభుత్వంతో మొదలైంది అని నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కే మూర్తి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ సౌజన్యంతో, టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ సహకారంతో చెరుకుపల్లి గౌడ్ పాలెం లో ఎన్ ఆర్ జి ఎస్ గ్రాండ్ ఆరు లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్డుకు శనివారం ఆయన భూమి పూజ చేశారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లచ్చి అరుణ రామారా వు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, విస్సం శెట్టి శ్రీనివాసరావు, నాగుల పున్నారావు, సొంటి కోటయ్య, గడ్డం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## లలితా దేవి అలంకరణలో పోలేరమ్మ తల్లి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వెలిసి ఉన్న దసరా నవరాత్రుల సందర్భంగా ఆరవ రోజు పోలేరమ్మ తల్లిని లలితా దేవి దివ్యదర్శనంలో అలంకరించినట్టు ఆలయ కార్యనిర్వాహకారి వై.బైరాగి చౌదరి తెలిపారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు



నగరం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన నగరం-గిరిపురంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో దేవీ శరన్నవ రాత్రుల్లో భాగంగా శ్రీ లలిత త్రిపుర సుంద రీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శమిచ్చారు. శనివారం మండల పరిధిలోని పెదపల్లి గ్రామానికి చెందిన సమ్మెట కోటేశ్వర రావు -వెం కటభవాని దంపతులు అమ్మవారికి 15 రకాల అభిషేకాలు నిర్వహించారు. అనం తరం అభిషే కాలకు 25 వేల రూపాయిలు అందజేశారు. అభిషేకాలను గురుస్వాములు కేశన మురళీకృష్ణ, మోర్ల శ్రీనివాసరావు, జుజ్జూరు బాబులు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ గావించారు. కార్యక్రమంలో స్థానిక మండల తహశీల్దార్ నాంచారయ్య, భవానీలు, ఆలయ కమిటీ సభ్యులు యల్లాప్రగడ సీతాపతి, జొన్నా శివసాంబయ్య, సిహెచ్‌వివిఎస్-ఎస్ ప్రసాద్, మరక సాయినాగరాజు, యార్లగడ్డ చింతయ్య, తాడివాక హరిప్రసాద్, మట్ట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ రోజుకు చేరిన సాయిబాబా ఆరాధన ఉత్సవాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయి బాబా దేవస్థానం నందు 107వ ఆరాధన ఉత్సవంలో భాగంగా ఈరోజు ఆరవ రోజు శనివారం శ్రీ బాబావారికి మధురభిషే కం (తేనెతో అభిషేకం) నిర్వహించడం జరిగి ం ది.అభిషేక కార్యక్రమంలో జాలాది నాగరామ కోటయ్య బాలా త్రిపుర సుందరి, యనుమల సుందర నాదార్, శివ పార్వతి, కన పర్తి నాంచారయ్య, పార్వతి,కోన శ్యాంప్ర సాద్, స్వప్న,తుంపూడి శ్రీనివాసరావు, మోహన కుమారి దంపతులు పాల్గొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగం గా రాత్రి 7 గంటలకు శ్రీ దుర్గమ్మ తల్లి కోలాట భజన మండలి,ఆర్గనైజర్ మైలవరపు సృజన మరియు వారి బృంద సభ్యులచే కోలాట కార్యక్రమం జరిగింది. కార్య క్రమాలను దేవస్థాన అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, ప్రధాన కార్య దర్శి మెంటా సాంబశివ రావు,కోశాధికారి బూరెల కిరణ్ కుమార్, పాపారావు, జవ్వాది వెంకటేశ్వరరావు, కొన్ని పాటి వెంకటేశ్వరరావు, పంచుమర్తి వెంకట పద్మావతి, కవుతరపు శశికళ,ఉల్లగుంట కోటేశ్వరి,శివ పార్వతి,గౌరీ దేవస్థాన కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## డ్రగ్స్, ఆల్కాహాలు సేవించటం ప్రాణాలను ముప్పు



నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మద్యంపై ప్రతి స్పందనాత్మక విద్యపై అవగాహన కల్పిస్తూ, డ్రగ్స్, ఆల్కాహాలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం, ఆటివల్ల కలిగే దుష్పరిణామాలను స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. విజయలక్ష్మిలు వివరించారు. శనివారం మండల పరిధిలోని పూడివాడ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కేర్ కార్యక్రమాన్ని ప్రారంభిం చిందని, డ్రగ్స్, ఆల్కాహాలు సేవించటం ప్రాణాలను ముప్పు వాటిల్లుతుందన్నారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, రవాణాలాంటి సమాచారం తెలిసి న వారు కంట్రోల్ రూం నెం.14405 లేక స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ నెం. 9490455599 లకు సమా చారం ఇవ్వాలని, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు. సమావేశంలో విఆర్ఓ ఉదయలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి సోనియా, సచివాలయ, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో స్మార్ట్ రైస్ కార్డులు 80 శాతం పంపిణీ పూర్తి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డుల పంపిణీ 80 శాతం వరకు పూర్తయిందని రెవిన్యూ తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని రేషన్ షాపుల యందు ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్‌రైస్ కార్డుల పంపిణీ భాగంగా స్మార్ట్ కార్డు ఆయా మండల పరిధిలోని చౌక డిపోల డీలర్లు ఇప్పటికే 80 శాతం పూర్తి చేశారన్నారు. మిగిలిన 25 శాతం అధికారుల లాగిన్ నుండి పంపిణీ చేపట్టి సత్వరమే పూర్తి చే స్తామని, తహసిల్దార్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.




## బోరు మంజూరు చేసిన ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామ లింగాపురం పంచాయతీలో తాగునీటికి ఇబ్బందిగా ఉంటే ఆ విషయాన్ని మన శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి స్థానిక టీడీపీ నాయకులు తీసుకెళ్లగా ఇవాళ పంచాయతీ పార్టీ అధ్యక్షులు గజ్జల రమణా రెడ్డి ఆధ్వర్యంలో కొత్త బోర్ వేయించడం జరిగింది. నీళ్లు కూడా సమృద్ధిగా పడటంతో ఆ బజారు ప్రజలు ఎమ్మెల్యే డా. ఉగ్ర, స్థానిక టీడీపీ నాయకులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జల రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ గజ్జల రామ లక్ష్మణ రెడ్డి, సానా జయపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు గజ్జల భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నాగార్జునరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



## సతుకుపాడులో స్వచ్ఛత హీ సేవ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సతుకుపాడు గ్రామంలో సచివాలయ సిబ్బందిచే స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి కిషోర్ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు పాల్గొని ఈ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సచివాలయం సిబ్బంది ప్రజలుసమ్మకం కలిగించే విధముగా విధులు చేపట్టాలని గుర్తు చేశారు.



## లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మ

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గ్రామంలోని బాలకోటేశ్వర స్వామి త్రిపుర సుందరి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం 6వ రోజు లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, టిడిపి నాయకులు విస్సం శెట్టి శ్రీనివాసరావు దంపతులు అమ్మవారికి అలంకరణ, భక్తులకు ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అన్నపరెడ్డి సాంబశివరావు, మాజీ చైర్మన్ గొడవర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే

## సీనియర్లు మల్టీ నేషనల్ కంపెనీ క్యాటర్‌పిల్లర్‌లో ప్లేస్‌మెంట్ సాధించి ఫ్రెషర్స్‌కు ప్రేరణ





కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో నూతనంగా అడ్మిషన్ పొందిన ఫ్రెషర్స్ కోసం శనివారం ఘన ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించబడ్డాయి. ప్రధాన అతిథిగా కళాశాల కరస్పాండెంట్ డా.కంచర్ల విజయ శ్రీనివాస్ వేదికపై హాజరయ్యారు. విద్యార్థులు పూల వర్షంతో ఆయనను ఉత్సాహంగా స్వాగతించారు. పూర్తి అడ్మిషన్లతో కళాశాలపై నమ్మకంతో ఆదరించిన తల్లిదండ్రులు, విద్యార్థులకు డా.విజయ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఫ్రెషర్ విజయానికి కళాశాల ఫ్యాకల్టీ నైపుణ్యాలను వర్క్‌షాప్‌లు, ప్రత్యేక శిక్షణల ద్వారా ఎల్లప్పుడూ అప్‌గ్రేడ్ చేస్తుందని, విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న అన్ని వసతులను వినియోగించి ఉన్నత స్థానాలను సాధించాలి అని ఆయన ఆకాంక్షించారు. తాజాగా సీనియర్లు మల్టీ నేషనల్ కంపెనీ క్యాటర్‌పిల్లర్‌లో ఉద్యోగాలు పొందారని గుర్తుచేసి, ఫ్రెషర్స్ కూడా కృషి చేస్తే అదే విజయాన్ని సాధించగలరని డా.విజయ శ్రీనివాస్ ప్రేరేపించారు. కొత్త విషయాలను నేర్చుకోవడం, తరగతుల్లో చురుకుగా పాల్గొనడం, సమయాన్ని సమర్థవంతంగా వినియోగించడం, టీమ్ వర్క్ చేయడం, తప్పిదాల నుంచి నేర్చుకొని ముందుకు సాగడం ఫ్రెషర్స్ విజయానికి కీలకమని ఆయన సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ ఫ్రెషర్స్ కోసం మేనేజ్‌మెంట్ అందిస్తున్న మద్దతును వివరించారు. మేనేజ్‌మెంట్ ఎల్లప్పుడూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి, భవిష్యత్ విజయానికి పూర్తి మద్దతు అందిస్తున్నదని తెలిపారు. ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన బోధన వాతావరణం, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడం మేనేజ్‌మెంట్ కృషి, విద్యార్థుల భవిష్యత్తుపై వారి నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తున్నాయని ఆయన చెప్పారు. ఫస్ట్ ఇయర్ హెడ్ డా.షేక్ సూరియా షిహాబ్ మాట్లాడుతూ ఫ్రెషర్స్ చదువులోనే కాకుండా వ్యక్తిత్వ వికాసంలోనూ ముందుండాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం కలిసినపుడు విజయం ఎవరూ ఆపలేరని స్పష్టంగా చెప్పారు. వేడుకలో ఫ్రెషర్స్ ప్రదర్శించిన నృత్యాలు, వినోదాత్మక కార్యక్రమాలు వేదికను ఉత్సాహభరితంగా మార్చాయి. గేమ్స్, స్పోర్ట్స్ పోటీలలో విజేతలకు డా.విజయ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అకాడమిక్ ఇన్చార్జ్ మీరవలి, డా.జి.ప్రసాద్, డాక్టర్ శైలేష్ కుమార్, డా.రామ్ ప్రసాద్, బాల బ్రహ్మాచారి, ఆశాజ్యోతి, తదితర సైన్స్ అండ్ హ్యూమానిటీస్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు ఆశీర్వాదం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని జీడిచెట్లపాలెం గ్రామానికి చెందిన కోక్కిలిగడ్డ వెంకటెశ్వర్లు-రమణ కుమారుడు పర్చూరు నియోజకవర్గ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు కొక్కిలిగడ్డ రామాంజనేయులు-అనీత నూతన వధూవరుల వివాహం శనివారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ వివాహహెూత్సవానికి పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు మండల నాయకులు, ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, కొత్త దంపతులు ఒక్కరినొక్కరు అనున్యంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ప్రతినిధులు ఎ.రాజేష్, వెంకట్, బి.అఖిల్, కోంద్రగంటి శ్రీహరి, నక్కల వీర రాఘవ, అబ్దుల్ కలం అజాద్,మోటుమర్రి రామసుబ్బారావు, దేవతోటి నాగరాజు,షేక్ ఖాదర్, నభిషా, కొక్కలోగడ్డ విష్ణు నారాయణ, తుమ్మలపేంట జయరావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అశ్వవాహన సేవ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: దసరా మహెూత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని భూ సమేత భావనారాయణ స్వామి అశ్వవాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఉదయం ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై దేవలయం నుండి పూర విధుల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కనులపండుగగా గ్రామోత్సవం నిర్వహించారు. అలయ అర్చకులు వలివేటి రామానుజం, అలహరి లక్ష్మీనరసింహచార్యాలు, రాము అధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో పుర విధుల్లో శాస్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## తంగేడు మళ్ళీలో స్వస్థ నారి స్వశక్తి కార్యక్రమం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని తంగేడుమల్లి గ్రామంలో స్థానిక పిహెచ్సి అధికారుల ఆధ్వర్యం లో స్వస్థ నారి స్వశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 390 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఎన్సిడి మరియు పి ఎం జె ఏ వై కార్డులకు ఆన్లైన్ లో అప్లై చేసినట్లు పీహెచ్సీ వైద్యాధికారి నిర్మల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగనాథ బాబు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: దేవి నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని దేవాలయాలలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మండలంలోని సంతమాగులూరు కొప్పరం వెల్లల చెరువు ఏల్చూరు మక్కెన వారి పాలెం మామిళ్ళపల్లి కుందూరు గ్రామా లలో దేవాలయాలను సుంద రంగా అలంకరించి ప్రతిరోజు ప్రత్యేక అలంకరణ తో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుందుర్రు భ్రమ రాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారిని లలితా పరమేశ్వరి అమ్మవారిగా అలంకరించి లలిత సహస్ర నామ కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించినట్లు అర్చక స్వామి రావిపాటి శేషగిరిశర్మ తెలిపారు.




## రీసర్వేతో భూసమస్యలు పరిష్కారమవుతాయి: తహశీల్దార్

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: రైతులు రీసర్వేపై పూర్తి అవగాహనతో ఉండాలని, అధికారులకు సహకరించాలని తహశీల్దార్ జె.ప్రభాకరరావు అన్నారు. శనివారం మండలంలోని చిన్నగంజాం గ్రామంలో తహశీల్దర్ జె.ప్రభకరరావు అధ్యక్షతన రీసర్వేపై అవగాహన గ్రామసభ, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు భవిష్యత్‌లో ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తున్నదన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.ప్రభాకరరావు, సర్వ డిటి సుజత, మండల సర్వయర్ సజ్జ లోకేష్, ఆర్ఐ దానియేలు, సర్పంచ్ రాయని అత్మరావు, ఉప సర్పంచ్ చెరుకురి రాఘవయ్య, విఅర్వోఓలు శ్రీదేవి, పద్మ, చెంచు పున్నమ్మ, రాధికా, ఆమంచి సత్యం, నాగేశ్వరరావు, పి.నాగరాజు రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్స్‌ను ప్రారంభించిన కృష్ణ కిషోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శారదా టవర్స్ సమీపంలో వేముల శేషావలి కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు, టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, కౌన్సిలర్ పరుచూరి నాగేశ్వరావు, నంది శ్రీను, వాడకట్టు రాము పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి



### మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య

చీమకుర్తి, మేజరన్యూస్: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం చీమకుర్తి సి.హెచ్.సి., (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) హాస్పిటల్‌లో స్వస్తి నారి స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్యశిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ రామ కృష్ణయ్య ప్రారంభించి మాట్లాడారు. బ్లడ్ డొనేషన్ క్యాంపు ను హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. చీమకుర్తి సి.హెచ్.సి., సూపరింటెండెంట్ డాక్టర్. ఆర్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో 400 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం జరిగింది అన్నారు. శిబిరంలో 12 విభాగాలకు చెందిన డాక్టర్లు వైద్య సేవలు అందించారని, రక్తదాన శిబిరంలో బి వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్, డాక్టర్ సూరిబాబు, బివిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్ కుమార్, శిద్దా సుధాకర్, శివ పార్వతి మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్తి పరివార్‌లో 185 మందికి వైద్య పరీక్షలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిచర్ల గ్రామ పంచా యతీలోని రెడ్డిచర్ల గ్రామ సచివాలయంలోని వెల్నెస్ సెంటర్‌లో శనివారం స్వస్థనారి సశక్తి పరివార్ కార్య క్రమంలో భాగంగా కొమరోలు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో 185మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక హెచ్ఇఓ ఆవులయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియో గం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాల య సిబ్బంది, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**NAME CHANGE**

I, MARAKA SAMBRAJYAM W/o. Srinivasa Rao, Army No:JC-315412X, Rank: NB/SUB, Resident of Door No.6-180, Nizampatnam Village, Nizam patnam Mandal, Bapatla District, have changed my name from VENKATA SAMBRAJYAM to MARAKA SAMBRAJYAM (Aadhar Card No.821215 003909) and changed my Daughter's Name from SAI NAGA VENKATA SOWMYA to MARAKA SAI NAGA VEN KATA SOWMYA (Aadhar Card No.815292353962) vide Affidavit dated 22-09-2025 before Advocate & Notary, Repalle.

## గజలక్ష్మి అలంకరణలో వాసవి మాత



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అరవరోజు శనివారం అమ్మవారిని గజలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారి అలంకరణ, ప్రసాదం దాతగా దేవస్థానం మాజీ చైర్మన్ కోట శ్రీనివాస్ కుమార్ దంపతులు వ్యవహరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలకమండలి అధ్యక్షులు ఊటుకూరి రామకోటేశ్వర రావు, కార్యనిర్వహక అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అర్మపల్లి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోకూరి శ్రీనివాసరావు, కోశాధికారి నేరళ్ల శ్రీనివాసరావు, మరియు పాలక వర్గం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# చీరాల తీర ప్రాంతాన్ని పర్యాటకరంగ హబ్‌గా తీర్చిదిద్దాలి

- అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే కొండయ్య
- పర్యాటక రంగ అభివృద్ధితో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి




చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని సముద్ర తీర ప్రాంతంలో మౌలిక సౌకర్యాల కల్పనపై శాసన సభ సమావేశాలలో చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మరి ముఖ్యంగా అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో చీరాల బీచ్ అభివృద్ధిపై ప్రభుత్వం చేపడుతున్న చర్యల గూర్చి ప్రస్తావిం చారు. ఈక్రమంలో సముద్ర తీరప్రాంతమైన వాడరేవు, రామాపురం తదితర ప్రాంతాలకు తెలంగాణ రాష్ట్రలతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యల పర్యాటకలు వస్తుంటారన్నారు. ఇదే క్రమంలో చుట్టూ ప్రక్కల జిల్లాల నుంచి సైతం పెద్ద ఎత్తున తీరానికి వస్తుంటారని, ఈక్రమంలో పర్యాటకరంగా అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం మౌలిక సౌకర్యాల కల్పన పై దృష్టిసరించాల న్నారు.మరోవైపు తీర ప్రాంత అభివృద్ధిలో భాగంగా తీరంలోని సింగిల్ రోడ్డు ను డబల్ రోడ్డుగా ఆధునికీకరించే క్రమంలో మొదటి విడత చేపట్టిన పనులకు సంబంధించి నిధులు మజూరు చేయవాల్సి వుందన్నారు. అలాగే బాపట్ల మండలం సూర్యలంక, వాడరేవు బీచ్‌లను అనుసంధానం చేస్తూ రహదారి ఏర్పాటుకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపిన విషయాని గుర్తు చేశారు. ఈ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తే తీరప్రాంత అభివృద్ధికి దర్పణం పట్టినట్లేనన్నారు. తద్వారా కేవలం ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందడంతో పాటుగా స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి అన్నారు. కాగా సభలో చీరాల ఎమ్మెల్యే కొండయ్య ప్రస్తావించిన అంశాలపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం రోజున చీరాల ప్రాంత సముద్ర తీర ప్రాంతంపై సభలో ప్రస్తావన రావడం అభినందనీయం అన్నారు. చీరాల సముద్ర తీర ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ క్రమంలోని పర్యాటక రంగం అభివృద్ధికి నిధులు సైతం మంజూరు చేసామన్నారు. ఇదే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రస్తావన తెచ్చినట్లు చీరాల సముద్ర తీర ప్రాంతంలో పర్యాటకుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. సభలో మంత్రి కందుల సమాధాన అనంతరం ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ చీరాలలోని సముద్ర తీరని పర్యాటకరంగా అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానన్న మంత్రికి ఎమ్మెల్యే కొండయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం జరుగుతున్న ఏపీ శాసనసభ సమావేశాలలో చీరాల అభివృద్ధికి సంబంధించి ఎమ్మెల్యే కొండయ్య ఇప్పటికే చీరాల ఫైర్ ఆఫీసర్ రైల్వే గేట్ పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కుందేరు వాగు ప్రక్షాళన అంశం నేడు పర్యాటక రంగ అభివృద్ధిపై అసెంబ్లీ వేదికగా ప్రజా గళాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో సఫలీకృతము ఎవరైనా చెప్పవచ్చు.

## శ్రీ చాముండేశ్వరి దేవిగా వాసవి అమ్మవారు





భట్టిప్రోలు,మేజర్ న్యూస్: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం నాటికి ఆరవ రోజుకు చేరాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రీ చాముండేశ్వరి దేవిగా,శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ శైలపుత్రి దేవి గా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.అమ్మవారి పూజలో ఎందురి రాజేంద్రప్రసాద్, సరోజ మద్ది అరవింద పుష్కర్..నాగ వెంకట ప్రసన్న విడేల శ్రీనివాస్..ఇంద్రాణి మానేపల్లి వేణుగోపాలకృష్ణమూర్తి, మౌనిక కొత్త మాస భాస్కరరావు సరోజినీ మెడతాటి రూప ఫణీంద్ర,గ్రంధి రవి కృష్ణ..లక్ష్మీ సుష్మ,తూనుగుంట్ల ఈశ్వరుడు, సుధారాణి దంపతులు మరియు కాలంగి వీర వెంకట పాండురంగారావులు అమ్మవారికి పూజలు నిర్వహించారు.బతుకమ్మ పూజలను మాటూరి వెంకట నాగ స్వరూప రాణి,మాటూరు గృహలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.రాత్రి గం 7 లకు దేవస్థానం మహిళా కమిటీ సభ్యులైన పాలకుర్తి నిర్మల మానేపల్లి శశికళ, తూనుగుంట్ల హారిక మానేపల్లి వెంకట హృదయ ధనలక్ష్మిల ఆధ్వర్యంలో 9 మంది ముత్తయిదువులకు సువాసిని, నవ దుర్గల పూజా కార్యక్రమం నిర్వహించారు. లక్కీ డీప్ ప్రైజు ను సాయి గ్రానైట్ మేనేజర్ ఆత్మూరి చంద్ర వెంకట సుమన్ కుమార్ స్పాన్సర్ చేశారు. కార్యక్రమా లను దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా, కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర,కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## డ్రైవర్లకు అండగా చంద్రబాబు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల ప్రజలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రతి ఒక్కరి అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వలక్ష్యమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. పేద ఆటోడ్రైవర్లను, క్యాబ్ డ్రైవర్లను ఆదుకునే లక్ష్యంలో భాగంగ కూటమి ప్రభుత్వం ప్రతి ఏటా ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున ఆర్థిక సహాయం చేసే కార్యక్రమం అక్టోబర్ 4న వాహన మిత్ర స్కీం కింద ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం అసెంబ్లీలో ప్రకటించడం శుభ పరిణామం అని ఆటో డ్రైవర్ల తరపున ఆయనకు డాక్టర్ లక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అందిస్తున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోతున్నారని భావించిన కూటమి ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆమె వివరించారు. ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు పెండింగ్ చాలానాలను ఫిట్నెస్ సర్టిఫికెట్ల క్లియరెన్స్ చేసుకున్న అర్హులైన దాదాపు 2.9 లక్షల మంది ఆటో డ్రైవర్లకు ప్రతి ఏటా రూ.15వేల ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధమవుతున్నట్లు ముఖ్యమంత్రివర్యులు ప్రకటించారని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం సుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్నిర్మాణం చేసే దిశగా ముందుకు వెళుతుందన్నారు.

## డిఎఫ్ఓను కలిసిన బిజెపి నాయకులు పివి కృష్ణారావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం ఫారెస్ట్ కార్యాలయం నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎఫ్ఓ అబ్దుల్ రవుఫ్ ను బిజెపి నియోజకవర్గ నాయకులు పివి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి మార్కాపురం పలకను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీని ఏర్పాటు చేయడం ద్వారా మొక్కల పంపిణీకి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను కలుపుకొని మొక్కలు నాటే విధంగా చేయాలని డిఎఫ్ఓ కోరడం జరిగిందని అన్నారు. స్పందించిన డిఎఫ్ ఓ నర్సరీ ఏర్పడే విధంగా కృషి చేస్తామని చెప్పినట్లుగా కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ హెూలీ రాజు కుమార్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## పార్టీలో కష్టపడిన వారికి సముచితస్థానం

రేపల్లె , మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి సముచితస్థానం వస్తుందని దానికి నిదర్శనం చేనేత సంఘ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జీవీ నాగేశ్వరావు అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు. శనివారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులైన జీవీ నాగేశ్వరావును ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ పార్టీ ప్రారంభం నుంచి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా అందరికీ సుపరిచితులైన జీవి కి ఇలాంటి అత్యున్నత పదవులు లభించడం అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో కష్టపడి వారికి సముచిత స్థానం లభిస్తుందని మంత్రి ప్రతి కార్యకర్తను తన కుటుంబ సభ్యులుగా భావించి వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ కుటుంబ సభ్యులుగా మెలగడం నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి అత్యుత్తమ విలువలు కలిగిన మంత్రి అనగాని నాయకత్వం లో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని రానున్న కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా రేపల్లె నిలబడబోతుందన్నారు . ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధర రావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామ కృష్ణ, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్, జమీర్,దామెర్ల రాజా రావు, తాడిపర్తి మల్లికార్జునరావు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొని నాగేశ్వరావుకు శుభాకాంక్షలు తెలిపారు.


## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి: జయంతి బాబు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అంతర్ జిల్లాల పురుష సబ్ జూనియర్ బాలురు బాలికల జట్టు ఎంపిక ప్రకాశం జిల్లా సాఫ్ట్ బాల్ పురుష సబ్ జూనియర్స్ బాలురు బాలికల జట్టు ఎంపిక టంగుటూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగినది. ఎంపిక ప్రక్రియను ప్రకాశం జిల్లా అడా కమిటీ సభ్యులుగా రాష్ట్ర కమిటీ సభ్యులైన నరసింహారెడ్డి, కృష్ణాజిల్లా కోచ్ సురేష్ పర్యవేక్షించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ రమణ హాజరైనారు. గ్రామ పెద్దలైన బెల్లంకొండ జయంతి బాబు, మక్కెన హరిబాబు, కామ విజయకుమార్, మక్కెన కోటేశ్వరరావు, బెజవాడ వెంకటేశ్వర్ల, సభ అధ్యక్షులుగా దామచర్ల హరి బాబు వ్యవహరించారు. జయంతి బాబు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా విద్య ఉద్యోగ అవకాశాలను త్వరగా అందవచ్చు అన్నారు. సాఫ్ట్ బాల్ రాష్ట్ర కన్వీనర్ రమణ మాట్లాడుతూ టీచర్ పోస్టుల ఎంపికలు సాఫ్ట్ బాల్ క్రీడాకారులు ఎంపిక కావటం గొప్ప విషయమని అన్నారు. సబ్ జూనియర్ బాలురు, బాలికలు స్టేట్ గవర్నమెంట్ విశాఖపట్టణం జిల్లా కేడి పేటలో అక్టోబరు 4,5,6 తేదీలలో జరుగుతాయి. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు ప్రకాశం జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# చీరాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు భరోసా

- సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కొండయ్య
- చీరాల అభివృద్ధి, రాజకీయ అంశాలపై కొద్దిసేపు చర్చ
- నియోజకవర్గ అభ్యున్నతికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని భరోసా ఇచ్చిన బాబు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల అభ్యున్నతికి అన్ని విధాల సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు స్థానిక ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకి భరోసా ఇచ్చారు. ఏపీ శాసనసభ సమావేశాల అనంతరం అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో లేవనెత్తిన ముఖ్యమైన అంశాలు అయినటువంటి రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కుందేరు ప్రక్షాళనకు నిధులు మంజూరు, చేనేత టెక్స్ టెక్స్ పార్క్ నిర్మాణ ప్రతిపాదన, చీరాల తీర ప్రాంతాన్ని పర్యాటకరంగా అభివృద్ధి చేసేందుకు నిధుల మంజూరు తదితర అంశాల గూర్చి సీఎం చంద్రబాబుకి ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య క్షుణ్ణంగా వివరించారు. ఇదే క్రమంలో నియోజకవర్గంలోని రాజకీయ ప్రస్తుత పరిస్థితులపై చర్చసాగింది. మరోవైపు సోషల్ మీడియాలో ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్న సందర్భాన్ని ఎమ్మెల్యే కొండయ్య సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చీరాల అభివృద్ధి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. చీరాల ప్రాంతం తెదేపాకు కంచుకోట అన్ని విధాల ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. బీసీలు ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో వారి అభ్యున్నతికి కూడా పెద్దపీట వేస్తామని భరోసా కల్పించారు. ఇదే క్రమంలో చేనేత టెక్స్టైల్ వర్క్ వీలైనంత త్వరలో నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. మొత్తంగా చీరాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు అన్ని విధాల సహకరిస్తామని ఎమ్మెల్యే కొండయ్యకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## డంపింగ్ యార్డ్ నిర్వహణలో అలసత్వం ఉండకూడదు: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జమ్ములపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డ్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లోని యంత్రాల పనితీరును, డంపింగ్ యార్డ్‌లో ఉన్నటువంటి చెత్త రీసైక్లింగ్‌పై మున్సిపల్ కమిషనర్‌ను ఆయన ఆరా తీశారు. డంపింగ్ యార్డ్‌లోని చెత్తను రీసైక్లింగ్ చేసే పనిని గుంటూరులోని ఎంఎస్ తారుని అసోసియేషన్ వారు చేపట్టారని, వారు మార్చి 2025న అవార్డు పొందే నాటికి యార్డులో 46,264 మెట్రిక్ టన్నుల చెత్త ఉందని, అందులో ఇప్పటివరకు 40 వేల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసినట్లు బాపట్ల కమిషనర్ కలెక్టర్‌కు వివరించారు. 10,000 టన్నుల కంటే తక్కువ చెత్త ఉండే మున్సిపాలిటీలలో రీసైక్లింగ్ యంత్రాల అమరిక కష్టతరమని, ఆ చెత్తను దగ్గరలో ఉన్నటువంటి మున్సిపాలిటీల డంపింగ్ యార్డులో డంపింగ్ చేసి అక్కడ రీసైక్లింగ్ చేసి తరలించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్, అడ్మినిస్ట్రేషన్ శాఖ తెలిపారని, రేపల్లె మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త బాపట్ల డంపింగ్ యార్డ్‌లో డంపింగ్ చేయడం జరుగుతుందని బాపట్ల మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. డంపింగ్ యార్డ్‌లోని చెత్తను యుద్ధ ప్రాతిపదికన ప్రాసెసింగ్ చేసి అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై ఉక్కుపాదం

- రైలులో 9 కిలోల గంజాయి స్వాధీనం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగల్ టీం, సిబ్బంది, మాదకద్రవ్యాలను గుర్తించే ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ రాక్సీతో కలిసి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 26 రాత్రి బొకారో ఎక్స్‌ప్రెస్ రైలులో ఒక యువకుడు (18) వద్ద నుండి సుమారు 6 కిలోల గంజాయి, మరొక బోగీలో 3 కిలోల గంజాయి స్వాధీనం చేశారు. మొత్తం 9 కిలోల గంజాయి స్వాధీనం చేసి, తదుపరి దర్యాప్తు కోసం జి.ఆర్.పి పోలీసులకు అప్పగించారు. ఈ ఆపరేషన్‌లో స్నిఫర్ డాగ్ రాక్సీ కీలక పాత్ర పోషించింది. రాక్సీ వాసన ద్వారా అను మానాస్పద వస్తువులను గుర్తించి, పోలీ సుల చర్యలకు దోహదం చేసింది. గం జాయి, మాదకద్రవ్యాల రవాణా, విక్ర యాలు, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలను ఏ విధంగానూ సహించ బోము. ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. సమాజ భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదా ర్థాలను నిర్మూలించడమే పోలీసుల లక్ష్యం. జిల్లా పోలీసులు ఇలాంటి ప్రత్యేక ఆపరేషన్లు నిరంతరం కొనసాగిస్తూ, ప్రజల సహకారంతో మత్తు పదార్థాల రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టే దిశగా కృషి చేస్తున్నారు. పోలీసులు చేపడుతున్న చర్యలు సమాజంలో అవగాహన పెంచడంతో పాటు, యువతలో మత్తు పదార్థాలపై వ్యతిరేక భావనను కలిగించడానికి ఉపయోగ పడుతున్నాయి. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీల్లో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు శ్రీకాంత్, శివ రామయ్య, ఈగల్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.

## అద్భుత అలంకరణలో పునీత చిన్నతెరేసమ్మ



ఒంగోలు, మేజర్‌న్యూస్: శనివారం సెయింట్ థెరిస్సా చర్చి నవదిన వేడుకలలో భాగంగా 6వ రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవరెండ్ ఫాదర్ కానీ స్టానిస్లాస్ 'దేవుని వాక్యము వ్యర్థముగా పడుకోక' అనే అంశంపై భక్తులకు వివరించి బైబిల్‌లోని వాక్యాలను అర్థం చేసుకొని మంచి జీవనం జీవించాలని కోరారు. ఈ కార్య క్రమంలో చర్చి ఫాదర్ డివిన్ పాల్ అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజు నగరంలోని పలు ప్రాంతాల సంఘ పెద్దలు బైరం రమేష్, బైరం సురేష్ ఆధ్వర్యంలో పునీత చిన్నతెరేసమ్మ వారిని కొనియాడారు. అనంతరం దివ్య బల్లి పూజ సమర్పించి భక్తులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## పర్వతావర్ధిని అవతారంలో 'శ్రీ వాసవి మాత'



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక వేటపాలెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు దసరాశరన్నవరాత్రులలో భాగంగా శనివారం ఆరవ రోజు 'శ్రీ పర్వతవర్ధిని' రూపంలో వాసవి అమ్మవారు దర్శన మిచ్చారు. మహిళా సంఘం ముత్తయిదులు 108 మంది వడిమల బియ్యం సారె అమ్మవారికి అందించి విశేష పూజలను జరిపించారు. అనంతరం సాయంత్రం దేవస్థానం నందు బెంగళూరు వాస్తవ్యులు విదుషీ పామిడి నాగమణి మనోహర్( వాసవి సిస్టర్స్ )చే 'నాదనీరాజనం' భక్తి గీత కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం అధ్యక్షులు ప్రత్తి ముత్తు కుమరన్, కార్యదర్శి శీరాం గోవర్ధన్ రావు, కోశాధికారి ఆకుల ప్రసాదరావు, వైశ్య సంఘం అధ్యక్షులు పివిఎల్ నారాయణ రావు, కార్యదర్శి చుండూరి శ్రీనివాసరావు, కోశాధికారి బాపనపల్లి రూపేష్, వాసవి మహిళా సంఘం అధ్యక్షులు చుండూరి గాయత్రి, కార్యదర్శి అమరా సునీత, వీరుపాక్ష యువజన సంఘం అధ్యక్షులు ప్రత్తి పార్థసారధి, కార్యదర్శి ఆత్మకూరి హరికృష్ణ, సలహా సంఘం ప్రతినిధులు, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీలలిత త్రిపురసుందరీదేవిగా కామాక్షి అమ్మవారు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్విత శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు విజయదశమి పండుగ సందర్భంగా జరుగుతున్న దసరా ఉత్సవాలలో ఆరవరోజు శనివారం శ్రీకామాక్షి అమ్మవారిని శ్రీలలితాత్రిపురసుందరీదేవిగా అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు కొల్లిపరశ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం శ్రీకామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయదాతలచే దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.సాయంత్రం అమ్మవారిని శ్రీలలిత త్రిపురసుందరీదేవి అలంకరణలో ఉన్న అమ్మవారికి పూజలుచేసి నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భజనలు భక్తిపాటలతో పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గరుడ వాహనంపై శ్రీవారు



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ రాజ్యలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర్ల దేవస్థానం నందు దసరా నవ రాతరోత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం దేవేరుల సమితుడై గరుడ వాహనం పై వెంకటేశ్వర స్వామి అంగరంగ వైభవంగా కొలువై పుర వీధులలో దర్శనమిచ్చాడు. ఆలయ కమిటీ సహకారంతో సాబినేని మస్తాన్ రావు, సుబ్బమ్మ, యాసం రాఘవయ్య, సౌజన్య దంపతులు దర్శించుకున్న భక్తులకు స్వామివారి ప్రసాద వితరణ చేయడం జరిగింది. రాత్రి 8 గంటలకు శ్రీ పద్మావతి భజన సమాజంచే 'భజనావళి' జరుగుతుందని తదుపరి ప్రేమత్యాగం అను సాంఘిక నాటకం ప్రదర్శన జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పొగడదండ వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు సాయని లక్ష్మి నారాయణ, బాణాల ఉమా మహేశ్వర రావు, కార్యదర్శి అందే రవికుమార్, సహ కార్యదర్శి రంగిశెట్టి సాంబశివరావు, అందే శ్రీనివాసరావు, కోశాధికారి పొగడదండ వెంకట రమణ, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

దోచుకోవడం జరిగింది.ఇందుకు గాను కనిగిరి నియోజకవర్గంలో సుమారు 18 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.కనిగిరి మండలంలో 25 గ్రామాలు ఉంటే 25 పంచాయతీలో 1795 కాలనీలు మంజూరు చేస్తే 64 ఇల్లు మాత్రమే కట్టారు.హెచ్ ఎమ్ పాడు మండలంలో 803 కు జీరో కట్టారు,వెలిగండ్ల మండలంలో 21 పంచాయతీలు ఉంటే 1200 మంజూరు చేస్తే 20 కట్టారు.సీఎస్ పురం మండలంలో 23 పంచాయతీలకు గాను ల్యాండ్ లెవలింగ్ కు మాత్రం ఖర్చు చేశారు కేటాయించింది ఏమీ లేదు. పి.సి.పల్లి మండలంలో ఈ విధంగా డబ్బులన్నీ దుర్వినియోగం చేసారు.ఇలా దుర్వినియోగం చేసిన వారి మీద ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. ఇటీవల జ్యోతిరావు పూలే స్కూల్ కి స్థలం అడిగితే అక్కడ నీటి కట్టడాలు ఉన్నాయి ఇవ్వడానికి వీలు లేదన్నారు. అదే జగనన్న లే ఔట్‌కు మాత్రం అదే నీటి కుంటల్లో, సమాధిలలో ఇచ్చారు. పేదలకు పట్టాలు ఇవ్వాలంటే జిడిపి ల్యాండ్ ఈ భూములు ఇవ్వడాని లేదని చెప్తున్నారు. కాబట్టి వీటి మీద ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలంటే స్థలాలు అందుబాటులో లేవు.యడవల్లి పంచాయతీలో నాయకులు 1 సెంట్ స్థలం ఇస్తే వారు మాత్రం 3 సెంట్ల స్థలంలో నిర్మించుకున్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వానికి ఎటువంటి జీఓలు ఉండవా అని ప్రశ్నించారు.హెచ్ ఎమ్ పాడు మండలం హనుమంతాపురంలో ఎస్సీలకు కేటాయించిన 43 పట్టాలకి 15 లక్షలు వెచ్చించి అదే పట్టాలని వైఎస్ఆర్ ప్రభుత్వం ఇవ్వటం జరిగింది. గతంలో ఉన్న ఏఈ 30 వేలు లంచం తీసుకుని ప్రజలను మోసం చేశాడు. ఇలాంటి అవకతవకలుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాత మార్కెట్‌లో నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఎస్సీ, ఎస్టీలకు 20 శాతం షాపులు కేటాయించాలి

### – జేసి గోపాలకృష్ణకు సుజన్‌మాదిగ వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు: ఒంగోలు పాత మార్కెట్ ఆవరణలో జి బి4 షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించేందుకు, ఒంగోలు నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఆ షాపింగ్ కాంప్లెక్స్ లలో ఎస్సీ, ఎస్టీ, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలకు 20 శాతం షాపులు కేటాయించాలని, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. శనివారం ప్రకాశం భవనంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రోనంకి కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒంగోలు టౌన్ సర్వే నెంబర్ 77లో 0.83 సెంట్ల ఖాళీ స్థలంలో, నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ 110షాపులు నిర్మించేందుకు మున్సిపల్ తీర్మానం జరిగిందని, దీనిలో ఆ పరిసర ప్రాంతాల్లో పాత మార్కెట్ ని నమ్ముకొని ఎస్సీ, ఎస్టీ , నిరుపేద సెల్ఫ్ హెల్ప్ గ్రూపులో ఉన్న మహిళలు, చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగించారని, నూతనంగా నిర్మించే కాంప్లెక్స్ లలో రిజల్యూషన్ నెంబర్ 380 ద్వారా నూతనంగా 110 షాపులు నిర్మించేందుకు, ఈనెల 17వ తేదీన టెండర్ల సమయం తక్కువ రోజులు ఇచ్చి, హడావుడిగా మున్సిపల్ తీర్మానం జరిగిందని దీనిలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ అంశాన్ని చేర్చకుండా తీర్మానం చేయటం సహేతుకం కాదని,జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తప్పనిసరిగా షాపింగ్ కాంప్లెక్స్ లలో ఎస్సీ, ఎస్టీలకు అవకాశాన్ని కల్పించేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ .ఎస్ ఎం.సి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దె.త్యాగరాజు, ఎంఎస్పిఎస్ నాయకులు పత్రా బంగారం, ఒంగోలు నగర యాదవ జేఏసీ అధ్యక్షులు డి.అప్పారావు, ఎంఎస్పిఎస్ బాపట్లజిల్లా అధ్యక్షులు తేళ్ల జయరాజ్, కత్తిశేషారావు పాల్గొన్నారు.

## పోరాటయోధుడు కామ్రేడ్ తోట: సుధాకర్ ప్రసాద్‌కి ఘన నివాళి



ఒంగోలు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఏపీ ఎన్జీవో సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత నేత కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ 24వ వర్ధంతి సందర్భంగా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ తరపున స్థానిక రెవిన్యూ భవన్ నందు సుధాకర్ ప్రసాద్ గారి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలు కొనసాగించాలని పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల కోసం పోరాటం చేస్తూ ఉద్యమంలో అసువులు బాసిన మహా నేత తోట సుధాకర ప్రసాద్ అని వారి ఆశయాలను కొనసాగిస్తామని వారు ఉద్యోగుల కోసం అహర్నిశలు పోరాటం చేసి ఉద్యోగస్తుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధ్యక్షులు బి.సత్యసాయి శ్రీనివాస్ మరియు ఏపీ జేఏసీ అమరావతి ఉమెన్ వింగ్ జిల్లా అధ్యక్షులు జయలక్ష్మి జిల్లా కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు జిల్లా ఈసీ మెంబర్ ప్రశాంత్, డి.వెంకటేశ్వరరెడ్డి ఇతర రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఒంగోలు కార్పొరేషన్‌కు నిధుల వరద

మొదటి పేజీ తరువాయి

లే అవుట్‌లో కొన్ని ప్లాట్లు మాత్రం వేలం వేయకుండా ఇప్పటికీ ఖాళీగానే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులు రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో కూడా ఉన్నట్లు సమాచారం.

**ఒంగోలులో ఖాళీగా 74 ప్లాట్లు....**

ఐడిఎస్ఎంటి స్కీం కింద అప్పట్లో మున్సిపాలిటీ అభివృద్ధి చేసిన లే అవుట్‌లో ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికీ 74 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి. ఇవి వేలం వేయాలంటే వేలం వేసే క్రమంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని గతంలో పలు సంఘాలు కోర్టును ఆశ్రయించాయి. దీంతో అప్పట్లో ఈ ప్లాట్లు ఖాళీలు వచ్చాయి. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను వేలం క్రమంలో పాటించలేదని గతంలో కోర్టులో కేసులు నడిచాయి. కోర్టుల తీర్పులు కూడా పలు విధాలుగా వెలువడ్డాయి. తరువాత కాలంలో ఈ ఖాళీ ప్లాట్ల వేలం విషయం అలాగే మరుగున పడిపోయింది. ఖాళీ స్థలాలను వేలం పద్దతిలో నిబంధనల ప్రకారం అమ్మి కార్పొరేషన్‌కు నిధులు సమకూర్చే పనులు జరగలేదు.

**కూటమి ప్రభుత్వం రాకతో మరలా కదలిక...**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక సంస్థలుగా ఉన్న కొన్ని మున్సిపాలిటీలు, ఇతర కార్పొరేషన్‌లలో నిధుల సమస్య మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. మున్సిపల్ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో స్థానిక సంస్థలకు నిధులు రాబడి గురించి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాలు జరిగాయి. ఈక్రమంలో గతంలో చిన్న, పెద్ద పట్టణాలకు వరప్రసాదినిగా ఉన్న ఐడిఎస్ఎంటి స్కీం వ్యవహారం మంత్రి నారాయణ దృష్టికి పలువురు సీనియర్ అధికారులు తీసుకు వచ్చారు. ఈ స్కీం కింద ఒంగోలు నగరంలో కూడా ఇంకా పలు ప్లాట్లు వేలం వేయకుండా నిలిచిపోయిన విషయం కూడా అధికారులు వద్ద ప్రస్తావన వచ్చింది. దీంతో ఒంగోలు కార్పొరేషన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఐడిఎస్ఎంటి ఫైల్ క్లియర్ చేయాలని మున్సిపల్ మంత్రి సంబంధిత అధికారులకు మౌఖిక ఆదేశాలు వచ్చినట్లు సమాచారం.

**ఎమ్మెల్యే జనార్ధన్ సూచనలతో కదలిన ఒఎంసి అధికారులు....**

మొత్తం ఐడిఎస్ఎంటి స్థలాల గురించి రాష్ట్రవ్యాప్తంగా కదలిక వచ్చిన నేపథ్యంలో ఒంగోలులో ఉన్న పరిస్థితుల గురించి స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కూడా దృష్టిపెట్టారు. ఇక్కడున్న పరిస్థితులను కార్పొరేషన్ అధికారులు ఎమ్మెల్యే జనార్ధన్‌కు వివరించారు. గతంలో అభివృద్ధి చేసిన లే అవుట్‌లో ఉన్న 74 ఖాళీ ప్లాట్లను వేలం వేయడానికి ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం ఉన్న పరిస్థితుల మీద అధికారులు ఒక నివేదిక తయారు చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తూ ఇప్పుడున్న మార్కెట్ ధరల ప్రకారం 74 ప్లాట్లు వేలం వేసేందుకు ప్రభుత్వం ధరలు నిర్ణయించి జీఓ విడుదల చేయాలని ఆనివేదికలో కోరారు. ఈఫైల్ కొద్ది మాసాల కిందట రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్లింది. నగర మేయర్ గంగాడ సుజాత ఇటీవల ఐడిఎస్ఎంటి ప్లాట్ల విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో చర్చించి మున్సిపల్ మంత్రి దృష్టికి తమ ఫైల్ విషయాన్ని తీసుకు వెళ్లారు. ఆ ఫైల్ ఎక్కడ ఆగిందనే విషయాన్ని కార్పొరేషన్ మేయర్ ద్వారా మున్సిపల్ మంత్రి తెలుసుకున్నారు.

**భారీగా ఒంగోలు కార్పొరేషన్‌కు ఆదాయం....**

ఐడిఎస్ఎంటి లే అవుట్‌లో అభివృద్ధిచేసిన 74 ప్లాట్లను వేలం వేస్తే ఇప్పుడున్న మార్కెట్ ధరల ప్రకారం సుమారు రూ. 30 కోట్ల నుంచి రూ. 40 కోట్ల వరకు ఆదాయం రావచ్చని అధికారులు భావిస్తున్నారు. అదే జరిగితే ఒంగోలులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తాత్కాలికంగా ఉన్న నిధుల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద క్లియర్సెస్ కోసం ఆగి ఉన్న ఐడిఎస్ఎంటి ఫైల్ క్లియర్ అయిన వేంటనే వేలం పద్దతి ద్వారా ప్లాట్లను విక్రయించేందుకు కార్పొరేషన్ అధికారులు సిద్దమవుతున్నారు. అయితే ఆఫైల్ క్లియరెన్స్ వ్యవహారం ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నందున మరలా ఓ సారి తానే స్వయంగా మున్సిపల్ మంత్రిని కలుస్తానని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత 'సూర్య ప్రతినిధి'కి తెలిపారు. తాజా పరిణామాలను ఒంగోలు ఎమ్మెల్యేతో చర్చించిన తరువాత తాను మున్సిపల్ మంత్రిని కలువనున్నట్లు మేయర్ వివరించారు.

## రైల్వే స్టేషన్లో 16 కేజీల గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

అదుపులోకి తీసుకున్నారు. వారిని రైల్వే పోలీసులు ప్రశ్నించగా గంజాయి అక్రమ రవాణాకు పాల్పడినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాగుల్లో దాచిన నిషేధిత మత్తు పదార్థం 16 కేజీల గంజాయిని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని రైల్వే పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. ఈ సందర్భంగా ఈగల్ టీమ్ నోడల్ అధికారి రాంబాబు మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాను ఏ మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. గంజాయి మాఫియాను అరికట్టేందుకు రైల్వే స్టేషన్లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైళ్లలో ప్రయాణికుల సామాన్లను డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని చెప్పారు. గంజాయి రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఈ వ్యాపారంలో పాల్గొంటే శిక్షలు తప్పవు అని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో రైల్వే పోలీసులు, ఈగల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో రైళ్లు, స్టేషన్లలో అక్రమ రవాణాపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రయాణికులు అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం, రైల్వే పోలీసు అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం అంధకారం



బాపట్ల, మేజర్‌న్యూస్: మత్తు పదార్థాలకి బానిసలైన వారిని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న కేర్ కార్యక్రమాన్ని చిన్నగంజం మండలం లో నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ బారిన పడుతూ జీవితాలను కోల్పోతున్న అనేకమంది గురించి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకి బానిసలైన వారికి అవగాహన కల్పించుటకు కేర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యానికి, మత్తు పదార్థాలకి బానిసలైన వారికి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాన్ని కోల్పోవడం జరుగుతుంది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, బాపట్ల జిల్లా కేర్ కమిటీ కన్వీనర్, పి.నాగేశ్వరరావు, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, చీరాల సిబ్బంది, ఎస్.రామారావు, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, ఎన్ఫోర్స్మెంట్ ఒంగోలు వారి సిబ్బంది, శ్రీనివాసరావు ఎఎస్ఐ, చిన్నగంజాం పోలీస్, డా.పి.పద్మావతి, డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్, సాయి చరణ్ మెడికల్ ఆఫీసర్, పిహెచ్‌సి చిన్నంజాం, సైదా రెడ్డీ, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్‌ఆఫీసర్, ఎన్‌డి నాగూర్ బాషా, కోఆర్డినేటర్ ఆఫ్ డ్రగ్–డీ ఎడిక్షన్ సెంటర్ చిన్నగంజాం పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు



సూర్యప్రతినిధి బాపట్ల:సూపర్‌జిఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. జిఎస్టీ, కమీషనర్ మురళి కృష్ణతో కలసి శనివారం జిల్లా కలెక్టరేట్ నందు సూపర్ జిఎస్టీ,సూపర్ సేవింగ్స్ హెల్ప్ డెస్క్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ జిఎస్టీ తగ్గింపు,సూపర్ సేవింగ్స్‌పై జిల్లాకలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. వాహనాలు, ఎలక్ట్రానిక్, మందులు,వస్త్రాలు, నిత్యవస వస్తువుల పై జిఎస్టీ తగ్గింపు ఉందన్న వివిధ అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన చేయాలన్నారు. అంతకు ముందు మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు, జిఎస్టీ కమిషనర్ మురళి కృష్ణ, డ్వామా పిడి, విజయలక్ష్మి కలెక్టరేట్ ఏఓ మల్లి ఖార్జున రావులతో కలసి సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ముద్రించిన కరపత్రాలను ఎస్పీ, జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## భావనారాయణ స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలో కొలువుదీరిన శ్రీక్షీర భావ నారాయణ స్వామి దేవస్థానంలో జిల్లా కలెక్టర్ వాసుదేవా వినోద్ కుమార్ సతీసమేతంగా ప్రత్యేకపూజలు శనివారం నిర్వహించారు. అనంతరం దేవాలయ విశిష్టతను, ఆలయ చరిత్రను ఆలయ సిబ్బందిని, అక్కడ పూజారులను అడిగి తెలుసుకున్నారు. బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో శ్రీ క్షీరభవనారాయణ స్వామి దేవస్థానం ముందు వేసిన స్వచ్ఛత హి ముగ్గును పరిశీలించి పారిశుద్ధ కార్మికులను అభినందించారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి మండల సమావేశం సమస్యలపై దృష్టిపెట్టేనా?

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం మండలపరిషత్ సర్వసభ్య సమావేశం మండలపరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరగనున్నది. గత సమావేశం కోరం సరిపడా తగినంతమంది ఎంపిటిసిలు సమావేశానికి హాజరు కాకపోవడంతో పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. కనీసం ఈసమావేశానికైనా ఎంపిటిసిలు, సర్పంచులు హాజరై మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దృష్టిపెడతారా అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన సమావేశాలకు మండలంలోని కేవలం కొన్నిశాఖల అధికారులు హాజరు కావడం అదేవిధంగా



మండలంలో 13మంది ఎంపిటిసిలు, 23మంది సర్పంచులు ఉండగా కేవలం అతితక్కువ మంది సభ్యులు హాజరవడం జరుగుతుంది. ఈసమావేశానికైనా అందరూ సభ్యులు అన్నిశాఖలకు సంభందించిన అధికారులు హాజరై మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారా లేదా అని పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు అధికారులు తాత్కాలికంగా సమాధానం చెప్పడం తరువాత పట్టించుకోకపోవడం గమనార్హం. నేడు జరుగు మండల సర్వసభ్య సమావేశంలో మండల అభివృద్ధి ప్రజాసమస్యల పరిష్కారానికి దృష్టిపెడతారా లేక మొక్కుబడిగా సమావేశం నిర్వహిస్తారా అని వేచిచూడాలి.





## అంబేద్కర్ విగ్రహాన్ని ఢీకొట్టిన లారీ

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక ఐలాండ్ సెంటర్లో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉన్న రక్షణ గోడలను లారీ ఢీకొట్టింది. శనివారం తెల్లవారుజామున ఒంగోలు నుంచి మచిలీపట్నం వైపు వెళ్తున్న లారీ అంబేద్కర్ విగ్రహానికి రక్షణగా ఉన్న దిమ్మలను బలంగా ఢీకొట్టడంతో మెట్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. తెల్లవారుజామున ఈ ప్రమాదం జరగటంతో పోలీసులు వెంటనే స్పందించి లారీని అక్కడి నుంచి తీసేశారు. ఉదయాన్నే జరిగిన సంఘటన తెలుసుకున్న దళిత సంఘాలు బొగ్గుమన్నాయి. భారీగా విగ్రహం వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూర్తిస్థాయి రక్షణ లేకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత సంఘాలు ఆందోళనతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆందోళన తీవ్రతరం కావటంతో రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, చెరుకుపల్లి ఇంచార్జ్ ఎస్ఐ భార్గవ్ సంఘటనా స్థలానికి చేరుకొని దళిత సంఘాల నాయకులతో చర్చించారు. దెబ్బతిన్న మెట్లు స్థానంలో నూతన మెట్లు నిర్మించడంతోపాటు రైలింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. హామీ మేరకు దళిత సంఘాల నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బడుగు చంద్రపాల్, దుత్త సురేష్, జాలాది ఇస్సాక్, గురిందపల్లి సిద్ధార్థ, న్యాయవాది ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



## జీవీ నాగేశ్వరావుకు అభినందనలు

రేపల్లె, మేజర్‌న్యూస్: విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయ బోర్డు కమిటీ సభ్యులుగా నియమితులైన జి.వి. నాగేశ్వర రావు ను శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రేపల్లె రూరల్ మండల తెలుగు యువత అధ్యక్షుడు మోర్ల బాలకృష్ణ, రేపల్లె రూరల్ మండలం బీసీ సెల్ అధ్యక్షుడు వాకా చిరంజీవి ,కేసన నరసింహా రావు, పెటేరు సురేష్ బాబు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## రైజ్‌లో అంబరాన్ని అంటిన ఫ్రెషర్స్ డే సంబరాలు







టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ కళాశాలలలో రెండు రోజుల పాటు ఫ్రెషర్స్ డే సంబరాలను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శిద్దా హనుమంత రావు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో బిటెక్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరము విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకములైన సాంస్కృతిక నృత్యాలు అందరిని అలరించాయని కళాశాల చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల లో పాల్గొని తమ తోటి విద్యార్థులను ఎలా గౌరవించాలి, సీనియర్ విద్యార్థులనుండి వారి అనుభవాలను తెలుసుకొని భవిష్యత్తును అందముగా తీర్చిదిద్దుకోవాలని తెలియ చేస్తూ, గత విద్యా సంవత్సరములో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమ ంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్షల లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు, డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు, సంబంధిత విభాగాధిపతులు చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసాపత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విభాగాధిప తులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.



## శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు

దొనకొండ, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న జగన్మాత ఈశ్వరి దేవి శాకాంబరిగ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు పూజారి మణి బాబు శర్మ గణపతి పూజ పంచామృతాభిషేకములు అమ్మవారి అష్టోత్తర శతనామావళి చక్ర అర్చన సామూహిక కుంకుమ పూజలు చేసి శ్రీ గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్లకు ప్రత్యేక అలంకరణ చేసి మహా నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి మాట్లాడుతూ ఏడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిస్తుందని భక్తులు దర్శించుకుని తరించాలన్నారు చుట్టూ ప్రక్కల గ్రామాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన భక్తులకు మణి బాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్దన్నపాలెం గ్రామ వాస్తవ్యులు పోశం అంజిరెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు.



## బాధితులకు ఆర్థిక సాయం

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు పాముల.రత్నం యశోద కుటుంబ సభ్యులు పెంకుటింట్లో నివాసంటున్నారు. గత ఆదివారం (23వ తేదీ) రాత్రి నుంచి కురిసిన భారీ వర్షం కారణంగా నానిన పెంకుటిల్లు సోమవారం ఉదయం ఇల్లు కుప్పకూలగా, గృహోపకరణాలు ధ్వంసం అయి నిరాశ్రయులైన కుటుంబ సభ్యులను ఈరోజున వారి ఇంటి వద్ద కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ మరియు గృహలక్ష్మి కన్స్ట్రక్షన్స్ నేత తుమాటి శ్యాంబాబు వారినీ పరామర్శించి 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొరికపూడి ప్రసాద్, వార్డు మెంబర్ గాదె చంటి, బుర్రి జగన్, యడ్ల శ్రీనివాస్, పోతర్లంక కుటుంబ రావు, దావులూరి ఏడుకొండలు, కుర్ర సత్యనారాయణ, మేడికొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.


## గజలక్ష్మీదేవి అలంకరణలో త్రిముఖదుర్గాదేవి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్దిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆరవరోజు శనివారం త్రిముఖ దుర్గాదేవిని గజలక్ష్మీదేవి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గభర్గలేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి,నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు అధ్వర్యంలో దేవస్థానం అర్చకులు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఆవరణ లో ప్రత్యేకంగా అలంకరించిన మండపం నందు త్రిముఖదుర్గాదేవిని గాయత్రీదేవిగా అలంకరణ చేసి వివిధ హోమ పూజలు నిర్వ



హించి నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉభయదాతలు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దసరా ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామ సుందరరాజు భక్తులకు ఇబ్బం దులు లేకుండా ప్రత్యేక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసిం హబాబు, భైరవకోన ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు, అర్చకుల బృందం, సిబ్బంది, భక్తులు, పర్యాటకులు పాల్గొన్నారు.

## ఏజీపీగా బత్తుల రామకోటయ్య బాధ్యతల స్వీకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి కోర్టు భవనముల సముదాయం వద్ద ప్రభుత్వ సహాయ న్యాయవాది(ఏ జీ.పీ.) గా బత్తుల రామకోటయ్య శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, స్నేహితులు, బంధువులు ఆయన్ను అభినందించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రయోజనాలకు చట్టప రమైన ప్రాతినిధ్యం, రాజ్యాంగ విలువలకు అచంచలమైన అంకితభావం మరియు సంబంధిత చట్టాల ప్రకారం ప్రజల అంచనాల యొక్క అత్యున్నత ప్రమాణాల ద్వారా అత్యున్నత వృత్తి పరమైన మరియు నైతిక ప్రవర్తనను సమర్థించడం ద్వారా చట్టాల ప్రకారం ఎటువంటి అడ్డంకులు లేకుండా తన పదవీకాలాన్ని నెరవేరుస్తానన్నారు.

# ఇటుకల ట్రాక్టర్ కిందపడి ఇద్దరు మహిళా కూలీలు దుర్మరణం

అద్దంకి, మేజర్‌న్యూస్: దినసరి పనులకు వెళుతున్న మహిళాకూలీలు వేము నరసమ్మ(60), కొప్పుల స్వరూపరాణి(417) ఇటుక ట్రాక్టర్ కింద పడటంతో ఇద్దరు దుర్మరణం చెందారు. రోడ్డు పక్కన ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం ఉదయం తిమ్మాయపాలెం వద్ద చోటు చేసుకుంది. సీఐ అందించిన సమా చారం మేరకు మండలం లోని తిమ్మాయపాలెంకు చెందిన ట్రాక్టర్ ఇటుకలు, లోడుతో ప్రకాశం జిల్లా ముండ్ల మూరు వైపు వెళుతున్నాడు. పొలంలో కలుపు పనులకు వెళ్లేందుకు నలుగురు మహిళా కూలీలు ఇటుకల ట్రాక్టర్ ఇంజన్ వద్ద కూర్చు న్నారు. ట్రాక్టర్ వంద మీటర్ల దూరం వెళ్లగానే రోడ్డు మార్జిన్




లోని చెట్టు కొమ్మ తగలడంతో ఇద్దరు మహిళా కూలీలు కిందపడ్డారు. వీరిలో వేము నరసమ్మపై గుండా ట్రాక్టర్ వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే దుర్మరణం చెందింది. మరో మహిళ కొప్పుల స్వరూపరాణి రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయం అయి, అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదం అనంతరం రోడ్డు మార్జిన్లోని గుంతలోకి ట్రాక్టర్ వెళ్లింది. అక్కడ ఇంటి పనులు చేసుకుంటున్న టి.శ్రీనివాసరావును ఢీకొట్టడంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని 108 వాహ నంలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్లను స్థానికులు నిలుపుదల చేశారు.డ్రైవర్ పరారయ్యాడు. సంఘ టనా స్థలాన్ని పరిశీలించిన సిఐ సుబ్బరాజు ప్రమా దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలకు శవపంచనామా అనంతరం పోస్టు మార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నాయుడుపాలెంలో వైద్యశిబిరం



ముండ్లమూరు, మేజర్ న్యూస్: స్వస్థనారిశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా నాయుడుపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరాన్ని డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. మొత్తం 102 మందికి వివిధ చికిత్సలు బిపి షుగరు వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి గొర్రె శ్రీదేవి, గ్రామ నాయకులు గొర్రె రాముడు, గ్రామ ప్రజలు హెల్త్ సూపర్వైజర్ ఏ.అంజమ్మ, మారెల పీహెచ్సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కేవీ రాజు, సచివాలయ కమ్యూనిటీ హెల్త్ అధికారులు కే.కిరణ్, బి.రత్నకుమారి, ఎం.దీప్తి, వి.రాజేశ్వరి, నాయుడుపాలెం ఏఎన్ఎం విజయదుర్గ, ఆశా కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



బాపట్ల, మేజర్‌న్యూస్: శనివారం రాత్రి, విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర పర్యాటక,వైద్య ఆరోగ్య శాఖల మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్, ఏపీ టీడీసీ చైర్మన్ బాలాజీ, లతో కలసి బాపట్ల లోని గోల్డెన్ సాండ్ రిసార్ట్ ను వర్చువల్ గా ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్ ను వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా,బాపట్ల మండలం పాండురంగ పురం గ్రామ సమీపంలో ని బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్ నందు బాపట్ల నియోజకవర్గం శాసన సభ్యులు నరేంద్ర వర్మ,డి ఆర్ ఓ మరియు జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడు,ఆర్డీఓ పి.గ్లోరియా,తహాశీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.







## శ్రీలలితాదేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు


### చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

### అష్టోత్తర శత వస్త్ర అలంకారంతో భక్తులను అలరించిన వాసవి మాత

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ హరిహర క్షేత్రం లో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం అమ్మవారు శ్రీ లలితా దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో ఆర్య వైశ్య మహిళలు శ్రీవాసవి అమ్మవారికి అష్టోత్తర శత వస్త్ర అలంకరణ నిర్వహించారు.శత వస్త్ర అలంకరణ తో శ్రీ వాసవి అమ్మవారు సాక్ష్యత్తు పెనుగొండ క్షేత్రం లో వెంచేసి వున్న శ్రీ వాసవి అమ్మవారిని తలపించింది. రెండు తెలుగు రాష్ట్రలలో ఎక్కడా లేని విధంగా దశరా శరన్నవ రాత్రులు సందర్భంగా విశేష, పూజలు, అలంకరణ,సేవలు వినూత్న రీతిలో నిర్వహించడంలో శ్రీ హరిహర క్షేత్రం ప్రత్యేకం అని మహిళా భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయ దాతలచే కుంకుమ అర్చన,అర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీలలితా సహస్ర నామ సోస్త్రం, పారాయణం, నైవేద్యం, హారతి, తీర్థప్రసాదాల వినియోగం జరిగిందని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం శ్రీ కంచి కామాక్షి దేవి అలంకారంతో పాటుగా సువాసిని పూజలు నిర్వహిస్థామని శిద్దా లక్ష్మి పద్మావతి కలిగిస్తారని తెలిపారు.శిద్దా వెంకటేశ్వర్లు,శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# ఏపీ ఛాంబర్స్‌కు కొత్త కెప్టెన్ పోట్లూరి భాస్కరరావు




సూర్య, ప్రతినిధి ఒంగోలు :

ఏపీ చాంబర్స్‌కి కొత్త కెప్టెన్ పోటూరి భాస్కరరావు ఎన్నికయ్యారు. 2025 - 2027 రెండేళ్లపాటు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాపార పారిశ్రామిక రంగాలకు కొత్త దిశనిచ్చేలా ఏపీ చాంబర్స్ కొత్త బృందం అవతరించింది. కొత్త బృందంలో వైస్ ప్రెసిడెంట్లుగా శిద్ధా సుధీర్ కుమార్(మైనింగ్), రాజశేఖర్ (మాన్యుఫ్యాక్చరింగ్), రామమూర్తి సుబ్బారావు (డైవర్సిఫైడ్), సి.ఎ. అక్కియ నాయుడు (సిఏ), వి.లీలారాణి (ఫార్మా), చావల సునీల్ (హాస్పిటాలిటీ & రిటైల్), ఎం.హను మంతరావు (లాజిస్టిక్స్), గిరిజాసింహ నర్సింహా రావు (ఆటోమొబైల్స్) తదితరులు ఎన్నుకోబడ్డారు.

### వైస్ చైర్మన్‌గా శిద్ధా సుధీర్ - రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధే మా అజెండా

### 78 కొత్త కమిటీలు, 30వేల సభ్యుల సమిష్టి శక్తి

### పెట్టుబడుల వృద్ధికి ఆంధ్రప్రదేశ్‌ను ఇండస్ట్రీ హబ్‌గా మలుస్తాం


రాష్ట్రవ్యాప్తంగా వ్యాపార, పారిశ్రామిక వర్గాల సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని భాస్కరరావు స్పష్టం చేశారు.పరిశ్రమల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వ యం చేస్తూ పెట్టుబడుల వృద్ధికి ఆంధ్రప్రదేశ్‌ను అత్యంత అనుకూల వాతావరణంగా మలుస్తామ న్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. యువ పారిశ్రామికవేత్తలకు ఎంట్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల ద్వారా శిక్షణ కల్పిస్తాం అని తెలిపారు.

30,000 మందికి పైగా సభ్యుల సమిష్టి శక్తితో ఏపీ చాంబర్స్‌ను మరింత బలమైన వేదికగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల పెరుగుదలకు అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. చాంబర్స్ వేదికగా వ్యాపారవేత్తలకు మార్గనిర్దేశం చేస్తూ రాష్ట్రాన్ని పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతాం అని ఏపీ చాంబర్స్ నూతన కెప్టెన్ పోటూరి భాస్కరరావు స్పష్టం చేశారు.

## మా ఇంటిని అక్రమంగా కూలగొడుతున్నారు

### డిఆర్వోకి బాధితులతో కలిసి రవి శంకర్ వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: మా ఇంటికి కూలగొడుతూ మమ్మల్నీ భయబ్రాంతులకు గురి చేస్తున్న టిడిపి నాయకులు పసుపులేటి శ్రీను, మున్సిపల్ ఉద్యోగి వెంకట్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద ఆందోలన చేపట్టారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి రవి శంకర్ ఆధ్వర్యంలో డిఆర్వో ఓబులేసును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి శంకర్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని నెహ్రూ కాలనీ యందు ఎస్సీ మాల కులానికి చెందిన ఈద జాస్మిన్ బర్త విజయ్ గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమి డీకే నందు నివాసం ఏర్పాటు చేసుకొని జీవనం



సాగిస్తున్నారు. భూమికి ఇంటి పన్ను, కరెంటు కరెంటు బిల్లు, కులాయి పన్ను, అవి కూడా ప్రభుత్వానికి చల్లిస్తున్నారు. కాని టిడిపి నాయకుడు అయిన పసుపులేటి శీను ఆ స్థలం ఖాళీ చేయాలని గత సంవత్సరం నుండి వారిని ఇబ్బంది పెడుతున్నాడు. ఆయనకు ఉన్న పలుకుబడితో కొంతమంది ఒంగోలు నగర మున్సిపల్ నగర ప్లానింగ్ ఉద్యోగులుతో ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న ఆమె వద్దకు వచ్చి భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఇరువురుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఆర్వోను కలిసిన వారిలో నాయకులు కనమాల జయ కుమార్, ఎస్‌కె జిలాని, సిహెచ్ సంపత్ కుమార్, యేసు దాసు, ఎం. విజయ్, జాస్మిన్, ఎం.విజయ్ కుమరి, మరియమ్మ, ఝాన్సీ, పావమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## క్విస్‌లో ఉత్సాహంగా దసరా సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో దసరా సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. క్లాసికల్, ఫోక్, వెస్ట్రన్ పాటలకు విద్యార్థులంతా ఆడిపాడారు. దసరా సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నవదుర్గల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. దసర సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు, ఆర్ట్, పెయింటింగ్, మెహందీ తదితర పోటీలు నిర్వహించారు. వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం దసరా శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కల్చరల్స్ డీన్ డాక్టర్ నవనీతకృష్ణ పర్యవేక్షించారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

### డా. చాపల వంశీకృష్ణ దంపతులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం, అందుచేతనే మా ప్రాంత విద్యా ర్థులు చదువుకునేందుకు ఇబ్బం దులు పడకుండా వారికి ఉచిత బస్ పాసులు అందచేస్తున్నట్లు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డా. చాపల వంశీకృష్ణ అన్నారు. కొత్తపట్నం గ్రామంలో విద్యాభివృద్ధి కోసం, విద్యార్థులు బడి మానెయ్యకుండా ప్రతి రోజూ పాఠశాలకు వెళ్ళేలా చూడటం కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కొత్తపట్నం హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా ఆర్‌టిసి బస్ పాసులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలులోని శ్రీరామ్ మల్టీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో జరిగిన కార్యక్ర మంలో హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ చాపల వంశీ కృష్ణ, డాక్టర్ చాపల శాంత కుమారిలు ఈఉచిత బస్సు పాసులను కొత్తపట్నం హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు బలిశెట్టి శ్రీనివాసరావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా పాల్గొన్నారు.

# ఆదాయ వనరులను పెంచుకోవటమే శిక్షణ లక్ష్యం

కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఆదాయ వనరులను పెంచుకోవటమే లక్ష్యంగా శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో ఎస్.సత్యం శనివారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక డిప్యూటీ ఎంపీడీవో జె సి హెచ్ చెన్నారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల ద్వారా వచ్చే ఆదాయం, పన్నులు లేకుండా ఇతర వనరుల ద్వారా వచ్చే ఆదాయం, ఇలా గ్రామపంచాయతీ ద్వారా ఏ విధమైన వనరులను ఉపయోగించుకోవాలి, ఎలా ఆదాయాన్ని సమకూర్చుకోవాలో తెలియజేయడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వస్తున్న నిధులను గ్రామ పంచాయతీ వినియోగించుకోవటమే కాకుండా స్థానికంగా ఆదాయ వనరులను ఏ విధంగా పెంచుకోవాలి ఆ వనరుల ద్వారా గ్రామపంచాయతీని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి అనే అంశాలను శిక్షణ మాడ్యూల్ ద్వారా ప్రజా ప్రతినిధులకు గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బందికి శిక్షణను ఇవ్వడం ఆ విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వం లక్ష్యంగా ఏర్పరచుకొని జిల్లా స్థాయిలో మండల ట్రైనర్లకు శిక్షణ ఇచ్చి అనంతరం వారి ద్వారా మండలాలలోని సిబ్బందికి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే సిబ్బంది అందరూ కూడా శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామపంచాయతీలోకి వెళ్లి గ్రామపంచాయతీలోని ప్రజాప్రతినిధులను, ప్రజలతో చర్చించుకుని ఆదాయ వనరులపై అవగాహన కల్పించి, పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చుకోవడం వల్ల గ్రామపంచాయతీలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయో కూడా తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ వెంకటేశ్వర్ రెడ్డి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యసంరక్షణకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం శనివారం మండలంలోని గుంతచెన్నంపల్లె గ్రామంలో జరిగినది. ఈ సందర్భంగా వైద్యబృందం పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మండల పిఏసీఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పలువురు నాయకులు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉండటానికి ప్రభుత్వం ప్రత్యేక పథకం ప్రవేశపెట్టి ప్రజలకు ఆరోగ్యపరంగా ఉండేలా అవగాహన కల్పించి పలు సూచనలు సలహాలు ఇచ్చి ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి, వైద్యాధికారులు నాయకులు తోట శ్రీరాములు, కోటగిరి శ్రీనివాసులు, కొత్తబాబు, బొర్రాజు నారాయణ, వైద్యసిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.




## రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంమండల రెండవ మహాసభ జి.సత్యం అధ్యక్షతన శంకరాపురం గ్రామంలో జరిగింది ఈ మహాసభను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు జె.జయంతి బాబు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఇన్సూరెన్స్ విధి విధానాలు మార్చడంతో రైతులే నగదు చెల్లించేలా మార్పులు చేశారని పిపిపి పద్ధతిలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు అభివృద్ధి చేస్తామని అధానికి 2లక్షల నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లను ఇచ్చిందని గత నెలలోనే 5లక్షల75 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల ఎఫ్సీఐ గోడౌన్లను అదానికి 30 సంవత్సరాలకు లీజుకు ఇచ్చారని సహకార వ్యవస్థలో లోపాలను సవరించి రైతుల ప్రయోజనాలు కాపాడేవిధంగా లేదని సహకార వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం కబంధ హస్తల్లోకి తీసుకొని రైతులను నట్టేట ముంచుతుందన్నారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, బి.హనుమంతరావు, వి.ఆంజనేయులు, ఎర్రయ్య, తిరుపతిరావు, మీరావలి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ ఆధిపత్యాన్ని వ్యతిరేకించండి: సిపిఎం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్ టెర్రరిజంకు మోడీ లొంగబాటు విధానంపై వ్యతిరేకించాలని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. శనివారం వెలిగండ్ల మండల కేంద్రంలో కరపత్రాలు పంపిణీలో భాగంగా వారు మాట్లాడుతూ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం వివిధ దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, మన వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక ఉత్పత్తిని, సేవా రంగాన్ని దెబ్బతీసిందని, మొత్తం ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుందని, రాష్ట్రంలో ఆక్వా ,టెక్స్టైల్స్ ,గార్మెంట్, పట్టు వంటి రంగాలు తీవ్రంగా నష్టపోయాయని, ఉద్యోగులు, కార్మికులు రైతాంగము రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ,ఉపాధి అవకాశాలు దెబ్బతిని విద్యార్థులు, యువత భవిష్యత్తు అగమ్య గోచరమవుతుందని, ఈ పరిస్థితిని ఎదుర్కొని మన దేశ ప్రయోజనాలు కాపాడుకునే మార్గాలను ఏంచుకోవలసి



వస్తుందని ,బిజెపి ప్రభుత్వం ట్రంప్ అడుగులకు మడుగులొత్తే వైఖరిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన ప్రజల ప్రయోజనాలు కాపాడే వైఖరి తీసుకునేలా ఒత్తిడి చేయాలని వారన్నారు. దేశీయంగా వినిమయం పెంచేందుకు ప్రజలు కొనుగోలు శక్తి పెంచే చర్యలు చేపట్టాలని, జిఎస్టి రేట్లు తగ్గించిన ధరలు తగ్గుతాయన్న గ్యారెంటీ లేదని, ప్రజలకు ప్రత్యక్షంగా లాభం జరిగే విధంగా సబ్సిడీలు, సంక్షేమ నిధులు పెంచాలని, తద్వారా ముంచుకొస్తున్న సంక్షోభాన్ని నివారించాలని వారు పిలుపునిచ్చారు.



## దత్త పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివనగర్ కాలనీ దత్త పీఠంలో దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ నిర్వహిస్తున్నట్లు దత్తా పీఠం నిర్వాహకులు సాగర్ దత్త తెలిపారు. నవరాత్రుల్లో భాగంగా శనివారం 6వ రోజు కావడంతో భక్తులకు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూల అలంకరణ, ఉభయదాతలు ఉదయం ద్రోణాదుల వీరయ్య, విజయలక్ష్మి పండిట్, సాయంత్రం బీమవరపు శ్రీనివాసులు, రవణమ్మ దంపతులు, చింతలపూడి వెంకటేశ్వర్లు జయలక్ష్మి దంపతులతో అమ్మవారికి పుష్పార్చన, శ్రీ చక్ర కుంకుమార్చన, నవదుర్గల పూజ,లక్ష్మి గణపతి హెూమం, రుద్ర హెూమం నిర్వహించారు. .దత్తపీఠమును ప్రతిరోజు ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణలతో సర్వాంగ సుందరంగా మేళ తాళాలతో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేస్తున్నట్లు దత్త పీఠం నిర్వాహకులు సాగర్ దత్త తెలియజేశారు. ఈ దసరా ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని వారు కోరారు. పూజలో పాల్గొను భక్తులు ముందుగా 8333933313 నెంబరు సంప్రదించగలరన్నారు.

## స్వచ్ఛత హీ సేవ అందరి బాధ్యత

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్వచ్ఛత హి సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మండల ప్రజలకు సూచించారు. శనివారం మండల కేంద్రమైన వెలిగండ్ల మండల పరిషత్ కార్యాలయా ఆవరణలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని గ్రామాలో 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక సంస్థలు ముందడుగు వేస్తున్నాయని గ్రామాల్లోని ఎస్సీ కాలనీలలో ప్రజలు ఎక్కువగా జీవించే ప్రాంతాలలో 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రజలలో పారిశుధ్యంపై అవగాహన పెంపొందించడం, గ్రామాలు శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవడం వ్యర్థాలను సక్రమంగా పారవేయటం, శుభ్రమైన వాతావరణాన్ని ఏర్పరచడం ప్రజలు తమ ఇండ్ల చుట్టూ పక్కల పరిశుభ్రత కాపాడుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను సక్రమంగా వర్గీకరించి పారవేయాలని, గ్రామంలో ప్రత్యేక శుభ్రత పాటించాలి ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కటకటాల్లోకి కసాయి కొడుకు

**- తల్లిని చంపిన కొడుకును అరెస్టు చేసిన బాపట్ల పోలీసులు**

బాపట్ల, మేజర్‌న్యూస్: మద్యానికి డబ్బులు ఇవ్వలేదనే కారణంతో కన్నతల్లిని ఇనుప రాడ్డుతో కొట్టి చంపిన కసాయి కొడుకును ఎట్టకేలకు బాపట్ల పోలీసులు అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు. ఇటీవల బాపట్ల మండలం పూండ్ల గ్రామానికి రమణమ్మ అనే మహిళను మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో కొడుకు జాలయ్య ఇనప రాడ్డుతో తలపై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రవణమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు నిందితుడు జాలయ్యను శనివారం అరెస్టు చేశారు. చేధించడంలో విశేష కృషి చేసిన పోలీసులకు ఎస్పీ ఉమామహేశ్వర్ అభినందనలు తెలిపారు.

## రాచూరి పెద్దమ్మతల్లికి లలిత త్రిపురసుందరీదేవి అలంకరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా సిఎస్ పురంలోని వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానం నందు ఆరవ రోజు శనివారం అమ్మవారిని శ్రీలలిత త్రిపురసుందరీదేవి అలంకరణ చేసి అర్చకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పెద్దమ్మతల్లి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో లలిత త్రిపురసుందరీదేవి అలంకరణ చేసి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛత హీ సేవ

రేపల్లె మేజర్‌న్యూస్: రైల్వే స్టేషన్ లో స్వచ్ఛతాహి సేవ స్వచ్ఛ ఉత్సవ్ పరిసరాల పరిశుభ్రత పై వారంలో ఒక్క రోజు ఒక్క గంట అయినా శ్రమదానం చేయాలని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ. రామచంద్రరావు సూచించారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక స్థలాలైన హంసలదీవి, నిజాంపట్నం, దిండి, భట్టిప్రోలు బౌద్ధారామం, పుణ్యక్షేత్రాలైన మోపిదేవి, మోర్తోట లను సందర్శించే వారిని దృష్టిలో




పెట్టుకొని రేపల్లె పురపాలక సంఘ అధికారులు రైల్వే అధికారులు కలిసి రైల్వే స్టేషన్ లో స్వచ్ఛతాహి సేవ స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్యాలు రావని దోమలు ఉత్పత్తి చెందడం ఆగిపోతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ టి. సతీష్, ఆర్పిఎఫ్ ఏఎస్ ఐ. వెంకటప్పయ్య, ఆర్.పి.ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ యం. రాంబాబు, శానిటేషన్ సెక్రటరీలు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఘనంగా సిఐటియు బహిరంగ సభ

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కార్మికులపై అధికారంలో ఉన్న ప్రభుత్వాలు నిర్బంధాలను ప్రయోగిస్తున్నాయని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే. ఉమామహేశ్వరరావు ఆరోపించారు. శనివారం పట్టణంలో బస్టాండ్ వద్ద నుండి పట్టణంలో నెహ్రూ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు ఎర్రజెండాలు చేతబట్టి, డప్పు కళాకారులతో కోలాట దళాలుతో ఉత్సాభరితంగా ర్యాలీ నిర్వహించి అనంతరం నెహ్రూ బొమ్మ వద్ద జరిగినా బహిరంగ సభకి సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటు న్నాయని ఎనిమిది గంటల పనిని 13 గంటలకు పెంచటం కార్మికులకు ద్రోహం చేయటమేనని,మేడే ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పనికి తూట్ల పొడవడం అని విమర్శించారు. చిరు ఉద్యోగులుగా




ఉన్నటువంటి అంగన్వాడి,ఆశ తదితరు రంగాల్లో కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయడం లేదని కేంద్రంలో మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు అమలుచేస్తున్నారని విమర్శించే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కనీసవేతనాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత మాట దాటవేస్తున్నా రని తక్షణం పెరిగిన ధరలకు అనుగుణంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం వేతనాలు పెంపదలు చేయాలని డిమాండ్ చేశారు.ఈరోజు కూటమి నేతలు సంక్షేమ పథకాలు గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటు న్నారు కార్మికులకు అమలు చేస్తామన్నటు వంటి సంక్షేమ పథకాలు అమలుచేయడం లేదని విమర్శించారు. కేంద్రంలో మోడీతో సాగిలాపడినటువంటి రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష,అధికార పార్టీల నేతలు రాష్ట్ర అభివృద్ధి గురించి రాష్ట్రంలో కార్మికుల గురించి ఉపాధి గురించి హోదా గురించి ప్రశ్నించటం లేదని తక్షణం రాష్ట్రహక్కుల కోసం కార్మికుల సంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని అన్నారు.ఈ బహిరంగసభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, జిల్లా అధ్యక్షులు సీహెచ్. మణిలాల్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.రేఖ ఎలిజబెత్, జిల్లా అధ్యక్షులు కె.ఝాన్సీ సిఐటీయూ జిల్లా నాయకులు జె.ధర్మరాజు, తిరుమల రెడ్డి, కె.వసంతరావు, కె. శరత్ తదితరులు పాల్గొన్నారు.



## కెవికెలో మినుము పంటపై రైతులకు శిక్షణ

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో గిరిజన రైతులకు,షెడ్యూల్డ్ క్యాస్ట్ ఎస్సీ రైతులకు మినుము పంట సాగుపై శిక్షణా కార్యక్రమాన్ని కెవికె కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను గిరిజన రైతులకు,షెడ్యూల్డ్ క్యాస్ట్ ఎస్సీ రైతుల అభ్యున్నతికి తోడ్పడాలనే ఉద్దేశంతో దేశంలోని అన్నీ కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా వారికి అవసరమైన శిక్షణ, నైపుణ్య వృత్తి విద్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వార్నిచిరు వ్యాపారులు అభివృద్ధి చేయడానికి గిరిజన ప్రణాళిక,షెడ్యూల్డ్ క్యాస్ట్ ఎస్సీ ఎంతగానో ఉపయోగపడున్నాయని అన్నారు. ఈ అవకాశాలను రైతులు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. డా.టి.వేంకటేశ్వర రెడ్డి, సేద్య విభాగ నిపుణులు మినుము పంట సాగు యాజమాన్య, సస్య రక్షణ మొదలగు యాజమాన్య పద్ధతులను వివరించారు. టి.మానస, గృహ విజ్ఞాన నిపుణులు పెరటి తోటల పెంపకం ప్రాముఖ్యతను, వాటిలో లభించే పోషక విలువాలను వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం రైతులకు మినుము రకాలు ఎల్.బి.జి 884, టి.బి జి -904, 10 రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగన్నపాలెం, అలవలపాడు గ్రామాల ఎస్సీ రైతుల, దోర్నాల మండల పరిధిలోని గిరిజన రైతులు పాల్గొన్నారు.




## రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామం నందు ఒంగోలు ఆత్మ వారి సౌజన్యంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో బహుళ పంటల సాగు అను అంశంపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి స్థానిక మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి పాల్గొని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. 360 రోజులు ఏదో ఒక పంట తప్పనిసరిగా పొలంలో సాగు చేయాలని తద్వారా రైతులకు పలు పంటల్లో దిగుబడులు వచ్చి ఆదాయపు వనరులు సమృద్ధిగా ఉండునని తెలిపారు. అలాగే కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకట శేషమ్మ పాల్గొని రైతులకు వరి పంటలో అధిక దిగుబడులు వచ్చే నూతన వంగడాల గురించి, సాగు ఖర్చు ఎలా తగ్గించుకోవాలి అనే విషయాల గురించి విపులంగా వివరించారు. కార్యక్రమానికి ఆత్మ బి.టి.యం కృష్ణ పాల్గొని ఆత్మ ద్వారా నిర్వహించబడు విజ్ఞాన యాత్రలు గురించి, డెమోల గురించి, శిక్షణల గురించి వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా బ్రహ్మాస్త్రం కషాయం తయారు చేసే విధానం చేసి చూపించారు. కార్యక్రమానికి గ్రామ సహాయకులు ప్రభాకర్, అజయ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వెంకట్రావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో పోస్టులు పెడితే జైలుకు పంపుతాం



బాపట్ల, మేజర్‌న్యూస్: సోషల్ మీడియాలలో ఎవరైనా కించపరిచేలా పోస్టులు చేసిన, ఇతర వ్యక్తుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు చేసిన, మహిళల పట్ల చిన్నారుపట్ల అసభ్యకరమైన మెసేజ్లు చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల డిఎస్పీ గోగినేని రామాంజనేయులు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డి.ఎస్.పి రామాంజనేయులు మాట్లాడుతూ సోషల్ మీడియాలను కేవలం సమాచారాలకు మాత్రమే వాడుకోవాలని ఇతర వ్యక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు పెడితే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. రాజకీయ నాయకులపై, సినిమా హీరోలపై, వారి కుటుంబ సభ్యులపై ఇష్టానుసారంగా వారికి ఇబ్బంది కలిగే విధంగా పోస్టులు చేస్తే సహించేది లేదన్నారు. రాజకీయ నాయకులు కూడా రాజకీయపరమైన మాటలు మాట్లాడే తప్ప వారి వ్యక్తిగత విషయాలను, కుటుంబ సభ్యులపై మాట్లాడే విధంగా ఆరోపణలు చేసుకోకూడదు అన్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు చేస్తున్న వారిని అరెస్టు చేసి జైలుకు పంపించామని, బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సీఐ శ్రీహరి, బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు.



## జీవి నాగేశ్వరావును అభినందించిన కొలసాని

రేపల్లె, మేజర్‌న్యూస్: విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయ బోర్డు కమిటీ సభ్యులుగా నియమితులైన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు చేనేత సంఘ మాజీ అధ్యక్షులు జి.వి నాగేశ్వరరావును శనివారం రేపల్లె టిడిపి పార్టీ కార్యాలయంలో రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, రాష్ట్ర రెవె న్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మత్తుకు యువత దూరంగా ఉండాలి: ఎస్సై




దర్శి, మేజర్‌న్యూస్: నేటి యువత విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌ని అంతం చేయాలని, తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని దర్శి ఎస్ఐ ఏం.మురళి కోరారు. ఈ సందర్భంగా దేశ స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా స్థానిక మాస్టర్ కాలేజీ నందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ ఎం.మురళి పాల్గొని మాట్లాడుతూ నేటి విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం మంచి మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. దేశ సాయంత్రం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 23 సంవత్సరాల వయసులోనే ప్రాణాలు త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు జయంతి సందర్భంగా స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తాండవ రంగారావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే.వి.పిచ్చయ్య, మాస్టర్ కాలేజీ యాజమాన్యం నవులూరు సుధాకర్, పోతురాజు, ఆంజనేయులు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆర్‌జెసి పాల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబం పోషకాహారం తీసుకోవాలి: సిడిపిఓ ఎ.లక్ష్మీదేవి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రతి కుటుంబం లోని సభ్యులందరూ పోషకాహారాన్ని తీసుకోవాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి ఎ.లక్ష్మీదేవి అన్నారు.శనివారం పోతుమర్రు అంగన్వాడీ కేంద్రంలో జంపని సెక్టార్ అంగన్ వాడీ కార్యకర్తలు పోషక మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఇంటిలోనూ కిచెన్ గార్డెన్ పెంచుకోవాలన్నారు.ఆర్గానిక్ ఆకుకూరలు,కూరగాయలు వాడటం వలన ఎక్కువ పోషక విలువలు కలిగిన పదార్థాలను పొందవచ్చునన్నారు.అంగన్ వాడీ కేంద్ర నిర్వహణలో కార్యకర్తలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సకాలంలో కేంద్రాలను తెరచి పిల్లలకు పోషక పదార్థాలను, గుడ్లను అందజేయాలన్నారు.రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.ప్రజల నుండి ఫిర్యాదులు అందితే తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు.చెట్లు పెంచడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు,తల్లులు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ అమృతవాణి, జంపని సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనులలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే చర్యలు: పిడి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ పరిశీలించారు. అందులో భాగంగా మొదటిగా శంకరాపురం గ్రామపంచాయతీ నందు పల్లె పుష్కరిణి క్రింద గుర్తించిన చెరువును పరిశీలించారు. పల్లె పుష్కరిణి ద్వారా చెరువు గట్లను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, చెట్ల పెంపకం, ఒంటి కార్యక్రమాలను చేపడతారని ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామ సర్పంచి కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ మండలపు వెంకటరావు, సర్పంచ్ పిడిని సన్మానించారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద 2వేల మొక్కలు నాటడానికి గుర్తించిన రోడ్లను మారెళ్ళ గ్రామపంచాయతీ నందు పరిశీలించడం జరిగినది. వేముల బండ గ్రామపంచాయతీ నందు రమణారెడ్డి పాలెం గ్రామంలో జరుగుతున్న మ్యాజిక్ డ్రైన్ పనులను పరిశీలించడం జరిగింది. త్వరగా పనులను పూర్తి చేయాలని, ఇంటిలో వాడిన వాటర్ మొత్తం మ్యాజిక్ డ్రైన్లోకి వచ్చే విధంగా పైపులు కనెక్ట్ చేయాలని గ్రామపంచాయతీ సర్పంచ్ చిమ్మిలి కోటేశ్వరమ్మకి సూచించడం జరిగింది. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యం.జి.ఎన్. ఆర్.జి.ఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం అయినది. ఈ సమావేశంలో తప్పనిసరిగా ప్రతి గ్రామపంచాయతీకి 25 సోక్ పిట్స్ పూర్తిచేయాలని, హార్టికల్చర్



ప్లాంటేషన్ పనులను ఈ నెలాఖరు లోపల పూర్తి చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్ రహీం, ఈసీ శివరామకృష్ణ, టిఎలు భారతి, నాగార్జున, శ్రీనివాసులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు చిరుధాన్యాలు దోహదం: సూపర్వైజర్

చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పిల్లల ఎదుగుదలకు చిరుధాన్యాలు ఎంతగానో దోహదపడతాయని చుండూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. శనివారం పెనుగుదురుపాడు అంగన్ వాడీ కేంద్రంలో పోషక మసో త్సవాలను అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు. సమావేశంలో శకుంతల మాట్లాడుతూ పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలను అందించాలని,ఆరో నెల తర్వాత తల్లి పాలతో పాటు అనుబంధ పోషకాహారాన్ని అందిం చాలన్నారు. చిరుధాన్యాలైన రాగులు, సజ్జలతో కూడిన బలమైన పోషకాహారాలను అందించాలన్నారు. పోషక విలువలపై గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో



అంగన్వాడీ కార్యకర్తలు సుభాషిని, సునీత, సుజాత, చెంచులక్ష్మి, వెంకటేశ్వరమ్మ,పద్మావతి పాల్గొన్నారు.

**మోదుకూరు సెక్టార్ పరిధిలో ...**

మోదుకూరు సెక్టార్ పరిధిలోని ఏబీనగర్ అంగన్వాడీ కేంద్రంలో మోదుకూరు సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి మాట్లాడు తూ పౌష్టికాహార విలువలు ఎక్కువగా ఉండేలా వివిధ రకాల వంటలపై తల్లులకు, గర్భవతులకు అవగాహన సదస్సులు నిర్వహి ంచాలని అంగన్వాడీ కార్యకర్తలకుతెలిపారు. అంగన్వాడీల కేంద్రాల నిర్వహణలో సమ యపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి,భాగ్యమ్మ, మధురవాణి, అనిత,పావని రజిని,లత,అనీల తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం: మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి

బాపట్ల, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరికి బాధ్యతతో ప్లాస్టిక్ నిర్మూలనకు ముందుకు రావాలని మున్సిపల్ కమీషనర్ రఘునాథరెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగించడం ద్వారా ఒకపక్క పర్యావరణం దెబ్బతినటంతో పాటు మరోపక్క మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. కాబట్టి బాపట్ల పట్టణ పరిధిలో ఉన్న దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లను కచ్చితంగా నిషేధించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే వారిపై చర్యలు తీసుకొని జరిమాణాలు విధిస్తామన్నారు కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్లట్టర్ శిక్షణ

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్లట్టర్ శిక్షణ కార్యక్ర మం విజయవ ంతంగా నిర్వహిం చారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో మూడవ సంవత్సరం ఏఐ, డిఎస్ విభాగం విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని, తమ జ్ఞానాన్ని విస్తరించుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పరవేశ్, ఫ్లట్టర్ డెవలపర్, క్లౌడ్ టెక్నాలజీస్ ప్లాట్‌ఫామ్ ఎల్‌ఎల్‌పి, హైదరాబాద్, తెలంగాణ నుండి విచ్చేశారు. ఆయన తన ప్రసంగంలో ఫ్లట్టర్ టెక్నాలజీలో తాజా పరిజ్ఞానం, ఆధునిక టూల్స్, కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ఫ్లట్టర్ నైపుణ్యం కలిగిన వారికి ప్రస్తుతం ఐటి పరిశ్రమలో ఉన్న అధిక డిమాండ్, అలాగే స్టార్టప్‌లు, రీసెర్చ్ ప్రాజెక్టుల్లో ఉన్న అవకాశాల గురించి వివరించారు. ఏఐడిఎస్ విభాగాధిపతి డాక్టర్ జి. గణేష్ నాయుడు, విద్యార్థులు ప్రాజెక్ట్‌ల రూపకల్పనలో ఫ్లట్టర్ పద్ధతులను అనుసరించడం వల్ల వారిలో టీమ్‌వర్క్, ప్రాక్టికల్ నాలెడ్జ్, సమస్యలు పరిష్కరించే నైపుణ్యాలు పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని ఫ్లట్టర్‌పై లోతైన అవగాహన సాధించారు.

## ఆట పాటలతో అంగన్వాడి పిల్లలకు విద్యాబోధన

అమర్తలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడి కార్యకర్త బోధిస్తున్నారని అమృతలూరు సెక్టార్ సూపర్వైజర్ నాంచారమ్మన్నారు. శనివారం పాంచాలవరం అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ స్థాయిలో పోషక మాసోత్సవాలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో నాంచారమ్మ మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లలితకుమారి, సుజాత, పుష్పవతి, దుర్గ,విద్యా,కామేశ్వరి, సరళ,రాణి ,తదితరులు పాల్గొన్నారు.



**మోపర్రు సెక్టార్ పరిధిలో.:** మోపర్రు సెక్టర్ పరిధిలోనే ఇంటూరు అంగ న్వాడి కేంద్రంలో మోపర్రు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాలు అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.




## వైసిపిని ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరికి గుణపాఠం తప్పదు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని రథం బజార్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం డిజిటల్ బుక్, క్యూఆర్ కోడ్, పోస్టర్ వైయస్సార్సీపి శ్రేణులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దీని ప్రధాన ఉద్దేశం అధికారులు ప్రజలను ఇబ్బంది పెట్టిన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇబ్బంది పెట్టిన, అధికారి పార్టీ నాయకులు ప్రజలను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఈ క్యూఆర్ కోడ్‌లో ఇబ్బంది పెట్టిన అధికారి పేరు, నాయకుడు పేరు, నమోదు చేస్తే, రేపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టం ముందు వారిని నిలబెట్టే , చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# పెసర్లంక రీసర్వే...మార్చ్ ఫాస్ట్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రీ..సర్వేకు రైతులు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని మండల తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలో గల పెసర్లంక గ్రామ రెవిన్యూ పరిధిలోగల సచివాలయంలో భట్టిప్రోలు మండల తహసిల్దార్ మేకా శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహ సిల్దార్ మాట్లాడుతూ పెసర్లంక గ్రామ రెవెన్యూ పంచాయితీ పరిధిలలో రీ-సర్వే ఫేజ్-3లో భాగంగా బాపట్ల జిల్లా నందు 32 గ్రామాలలో పెసర్లంక గ్రామం ఒకటన్నారు. ప్రస్తుతం పెసర్లంక గ్రామం నందు పూర్తి విస్తీర్ణం 1167 ఎకరాల భూమిని రీసర్వే చేయవలసి ఉన్నదనీ,అందుకు అనుగుణంగా రైతులు గ్రామ సర్వేలకు,




వీఆర్వోలకు సహకరించి వారి వద్ద ఉన్న భూహక్కు పత్రలతో విధిగా విచారణకు హాజరు అవ్వాలనీ ఈ సందర్భంగా తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు తెలిపారు. తదనంతరం గ్రామంలో మార్చి ఫాస్ట్ ను నిర్వహించారు. కార్యక్రమంలో ఉప తహసిల్దార్ అనగాని శాంత లక్ష్మి,వీఆర్వో మంద్రు జక్రరయ్ ,వీఆర్ఏ లు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పంగులూరు, మేజర్ న్యూస్: శంకర్ నేత్రాలయం కాకాని వారి సౌజన్యంతో పంగులూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి వీరనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రం పంగులూరులోని రోటరీ క్లబ్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రద్ధ లాజర్ వారి సిబ్బంది 35 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో 16 మందికి శుక్లాం ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు. వారికి ఆదివారం ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని రోటరీ అధ్యక్షులు వీరనారాయణ తెలిపారు. రోటరీ చేస్తున్న పలు సేవలను మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్ ప్రసంసించారు. ఈ కార్యక్రమంలో రోటరీ బాధ్యులు షేక్ కాలేశావలి, చిలుకూరి వీరరాఘవయ్య, కరణం హనుమంతరావు, ఐ సుబ్బారావు, బి సైదులు పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.




## దేవాంగపురిలో స్వచ్ఛతా ర్యాలీ

చీరాలరూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీ ఆవరణములో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హి సేవా వేడుకలు ఈ నెల 17వ తేది నుండి 2 అక్టోబర్ వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిధిగా ఇంచార్జి ఎంపీడీఓ ఏ.రామకృష్ణ హాజరయ్యారు. గ్రామపెద్దలు సిద్ది బుచ్చే శ్వరరావు, పృథ్వి లలిత మోహన్, చీరాల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పింజల శైలజా, నాసిక శివాజీ పంచాయతీ కార్యదర్శి యం.శ్రీనివాసరావు పాల్గొనీ విజయవంతం చేశారు. దేవాంగపురి గ్రామ పంచాయతీ పరిశుభ్రత గ్రామంగా అందరూ సహకరించాలని అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ది సునీత, దున్న శేషా లక్ష్మి, బండారు వెంకట సుబ్బారావు, నాసిక శివాజీ, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు వేతనాలు పెంచాలి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు, ఆయాలకు వేతనాలు పెంచాలని ఏఐటియుసి నాయకులు కోటేశ్వరావు కోరారు. స్థానిక గుజ్జుల ఎలమందారెడ్డి స్మారక భవనంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వై పుల్లమ్మ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. యూనియన్ మండల అధ్యక్షురాలు పుల్లమ్మ మాట్లాడుతూ వేతనాలు పెంచాలని, ముఖ్యంగా ఉద్యోగ భద్రతను కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. వచ్చేనెల 11, 12 తేదీలలో విజయవాడలో రాష్ట్ర



మహాసభలు జరుగుతాయని, మధ్యాహ్న భోజన కార్మికులు, స్లీపర్లు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆమె కోరారు. వేతనాలు నెలనెల అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పి.వి కొండయ్య, వి సుబ్బమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు,ఆయాలు పాల్గొన్నారు.

## లలితా త్రిపుర సుందరిగా అలంకరణలో జగన్మాత

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం ఆధ్వర్యంలో బాపట్ల కోన ప్రభాకర రావు కళాక్షేత్రంలో జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ముందుగా అమ్మవారికి విశేష పూజలు, కుంకుమార్చనలు, సామూహిక లలితా సహస్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద అందజేశారు.